నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

సమాజ అభివృద్ధికి బ్రహ్మ సమాజం అవసరం

హైదరాబాద్, అక్టోబర్ 30: సమాజ అభివృద్ధి కోసం బ్రహ్మ సమాజం అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ జి. చంద్రయ్య అన్నారు. ఈ మేరకు శనివారం రాంకోఠిలోని ఈడన్ గార్డెన్స్ ప్రాంతంలో ఉన్న కచ్చి భవన్‌లో దక్కన్, ఆంధ్ర బ్రహ్మ సమాజ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో అఖిల భారత బ్రహ్మ సమాజం 131వ సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన సమావేశాలను ప్రారంభించి మాట్లాడారు. బ్రహ్మ సమాజ వ్యవస్థాపకుడు రాజారామ్ మోహన్‌రాయ్ సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు పాటిస్తే సమాజంలో శాంతి చేకూరుతుందని తెలిపారు. బ్రహ్మ సమాజం కుల, మతాలకు వ్యతిరేకంగా ఉండాలని, మానవులందరూ ఒక్కటే, భగవంతుడు ఒక్కడే అని సమ భావజాలాన్ని జనంలోకి తీసుకెళ్లి సనాతన భారతీయ సంప్రదాయాన్ని కొనసాగించేందుకు కృషి చేసిందని కొనియాడారు. కార్యక్రమంలో అఖిల భారత బ్రహ్మ సమాజం అధ్యక్షుడు డాక్టర్ అరూప్‌కుమార్, దక్కన్ బ్రహ్మ సమాజం అధ్యక్షుడు కేశవ్ చంద్ అఖిల భారత బ్రహ్మ సమాజం కార్యదర్శి సౌరవ్ డే, హై కోర్టు సీనియర్ అడ్వకేట్ పద్మావతి రాహుల్ శాస్త్రి, దక్కన్ బ్రహ్మ సమాజం కార్య దర్శి అజయ్ గౌతమ్,స మావేశాల కమిటీ చైర్మన్ అనందిత గౌతమ్ పాల్గొన్నారు.

హైదరాబాద్ సోమవారం 31-10-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 66 పేజీలు:6 వెల: రూ.1/-

మోదీ ఎందుకీ కిరాతకం..?

ఎమ్మెల్యేల కొనుగోళ్ల వ్యవహారంపై సీఎం కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

నల్లగొండ, అక్టోబర్ 30: చండూరు మున్సిపాలిటీ పరిధిలోని బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ బహిరంగ సభకు టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరై ప్రసంగించారు. 'ఇవాళ నాతో పాటు నలుగురు తెలంగాణ బిడ్డలు హైదరాబాద్ నుంచి మునుగోడు వచ్చారు. నిన్నామొన్న కొంత మంది ఢిల్లీ బ్రోకర్‌గాళ్లు తెలంగాణ ఆత్మగౌరవాన్నే కొందామని.. మీకు వంద కోట్ల రూపాయలు ఇస్తాం.. మీరు పార్టీ విడిచిపెట్టి రమ్మని చెప్పి.. వాళ్లను ఎడమకాలి చెప్పుతో కొట్టి అమ్ముడుపోవుడు కాదురా.. మేం అంగట్లో సరుకు కాదు.. తెలంగాణ బిడ్డలమని.. తెలంగాణ ఆత్మగౌరవాన్ని బావుటాను హిమాలయపర్వతం అంత ఎత్తుకు ఎత్తాలి.

తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి, వినపాక ఎమ్మెల్యే రెగా కాంతారావు లాంటివారు కావాలి రాజకీయాలకు. జాతి గౌరవాన్ని, దేశగౌరవాన్ని అంగట్లో పశువుల్లా అమ్ముడుపోకుండా.. వందకోట్లు ఇస్తామన్నా గడ్డిపోచతో సమానంగా విసిరికొట్టి తెలంగాణను కాపాడిన బిడ్డలు. వందల కోట్ల అక్రమ ధనం తెచ్చి శాసనసభ్యులను, పార్లమెంట్ సభ్యులను, ఇతరులను సంతలో పశువుల్లా కొని ప్రభుత్వాలను కొలగొట్టే అరాచక వ్యవస్థ మంచిదా? అని ప్రశ్నించారు.

'నరేంద్ర మోదీని అడుగుతున్నా నీకు ఇంకా. దేశంలో ప్రధాని పదవిని మించి పదవి ఇంకా లేదు కదా. ఒకసారి కాదు రెండుసార్లు అవకాశం వచ్చింది కదా? ఎందుకు ఈ కిరాతకం. ఎందుకీ అరాచకం. దేశం కోసం, సమాజానికి ఏ రకంగా మంచిదో ప్రజలకు సమాధానం చెప్పాలి. ఎందుకు ఇవన్నీ ప్రోత్సహిస్తున్నరు. మోదీ అందదండలు లేకుండానే ఆర్ఎస్ఎస్‌లో ప్రముఖ పాత్ర వహించే వ్యక్తులు హైదరాబాద్‌కు వచ్చి ఇప్పుడు చంచల్‌గూడ జైలులో ఉన్నరు. వాళు ఆఫర్ చేసిన వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయో విచారణ జరగాలి. దీని వెనుక ఎవరు ఉన్నరో వారు ఒక్క క్షణం కూడా పదవిలో ఉండడానికి అర్హులు కాదు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఇంత అరాచకం జరుగుతుంటే మనం మౌనంగా ఉందామా? ఆలోచించాలని కోరుతున్నా' అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

'మౌనంగా ఉంటే.. ఆ మౌనమే శాపమైతది. ప్రేక్షకుల్లా చూసి మనది కాదు అనుకునే సందర్భం కాదు. ప్రతి విద్యావంతుడు తీవ్రంగా తీసుకోవాల్సిన సందర్భం. దయచేసి మునుగోడులో విద్యాధికులు, కవులు, కళాకారులు, రచయితలు, అన్నదమ్ములు, అక్కాచెల్లెల్లు ఊరికి వెళ్లిన తర్వాత చర్చ చేయాలి. ఓటు వేసేటప్పుడు దేనికో ఆశపడి, ఎవడో చెప్పిండని మాయమాటకు లొంగి ఓట్లు వేస్తే మంచి జరుగదు. మనం పండ్లు తినాలంటే ముండ్ల చెట్లు పెడితే రావు. చెట్టు పెట్టేటప్పుడే జాగ్రత్తగా పెట్టాలే. ఓటు వేసే టప్పుడు జాగ్రత్తగా వేయాలి. గాడుదలకు గడ్డేసి.. ఆవులు పిండితే పాలు రావు. గడ్డి వేసేటప్పుడే గాడిదికి వేస్తున్నామా? ఆవుకు వేస్తున్నమా? అని ఆలోచన చేయాలి' అని సీఎం కేసీఆర్ సూచించారు.

ఒళ్లు మరిచి ఓటేస్తే.. ఇల్లు కాలిపోతది : సీఎం కేసీఆర్

ఓటు అనేది మన తల రాత రాసుకునే గొప్ప ఆయుధం. అది అలవోకగా వేస్తే, ఒళ్లు మరిచి ఓటేస్తే.. ఇల్లు కాలిపోతది. చాలా జాగ్రత్తగా ఆలోచించి.. మంచి, చెడు ఆలోచించి వేయాలి. బతుకులు, మునుగోడు బాగుపడుతాయి. తెలంగాణ, భారతదేశం కూడా బాగుపడ్డది. ఎవరో చెప్పారని, మర్యాద చేశారని, డ్యాన్స్ చేస్తే మంచిగ అనిపించిందని ఓటేస్తే ప్రమాదం వస్తది అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఈ మునుగోడు ఉప ఎన్నిక అవసరం లేకుండానే వచ్చింది. ఈ ఉప ఎన్నిక ఫలితం ఎప్పుడో తేల్చేశారు అది కూడా తెలుసు. నేను కొత్తగా చెప్పడానికి ఏం లేదు. మీకు అన్ని విషయాలు తెలుసు. ఒక నాలుగు విషయాలు చెప్పాలని చెప్పి ఇక్కడికి వచ్చాను. ఎలక్షన్లు వస్తాయి. ఎన్నికలు రాగానే ఏందో ఏమో మాయరోగం పట్టుకుంటుంది. గత్తర గత్తర లొల్లి లొల్లి ఉంటది. కొందరైతే గజం ఎత్తున గాల్లోనే నడుస్తున్నారు. విచిత్ర వేషాధారులు, అనేక పార్టీలు వస్తాయి. ప్రజలకు మనకెందుకు ఉండాలి.

నేను చెప్పిన మాటలు జాగ్రత్తగా వినండి. చేతులెత్తి దండం పెట్టి చెబుతున్నాను. ఈ మాటలను ఇక్కడనే వదిలేసి వెళ్లిపోవద్దు. మీ ఊరెళ్లిన తర్వాత చర్చ చేసి నిజనిజాలు తేల్చాలి. ఓటు అనేది మన తల రాత రాసుకునే గొప్ప ఆయుధం. అది అలవోకగా వేస్తే.. ఒళ్లు మరిచి ఓటేస్తే.. ఇల్లు కాలిపోతది. చాలా జాగ్రత్తగా ఆలోచించి.. మంచి, చెడు ఆలోచించి వేయాలి. బతుకులు, మునుగోడు బాగుపడుతాయి. తెలంగాణ, భారతదేశం కూడా బాగుపడ్డది. ఎవరో చెప్పారని, మర్యాద చేశారని, డ్యాన్స్ చేస్తే మంచిగ అనిపించిందని ఓటేస్తే ప్రమాదం వస్తది.

దేశంలో ఉన్నది ప్రజాస్వామ్యం. ఈ దేశంలో ఏం జరుగుతుందో మనసు విప్పి ఆలోచించాలి. ఓటు వేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. కరిచే పాము అని చెప్పి మెడలో వేసుకుంటామా? ఆలోచించాలి. దేశంలో చైతన్యం రానంత వరకు దుర్మార్గ రాజకీయాలు కొనసాగుతాయి. దోపిడీదారులు మాయమాటలు చెప్పి మోసం చేస్తారని కేసీఆర్ సూచించారు.

మునుగోడులో టీఆర్ఎస్‌కు విశేష స్పందన : ఎమ్మెల్యే మురా గోపాల్

మునుగోడు, అక్టోబర్ 30: మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. టీఆర్ఎస్ అభ్యర్థి కి మద్దతుగా ఆదివారం నియోజకవర్గంలోని నారాయణపురంలో ప్రచారం నిర్వహించారు. పాదయాత్ర చేస్తూ ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకే ఓటు వేసి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న టీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్, మస్కనూరి భాస్కర్, శంకరముదిరాజ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, దీన్‌దయాల్ రెడ్డి, రాంచందర్, రాజేశ్, శ్రీకాంత్ యాదవ్, నితిన్, చాణిక్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పీఠాన్ని కదిలించేంత విషయం నా దగ్గర ఉంది : సీఎం కేసీఆర్

నల్లగొండ, అక్టోబర్ 30: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారిగడ్డ బహిరంగ సభ వేదికగా నిప్పులు చెరిగారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ.. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొడుతున్న మోదీపై కేసీఆర్ ధ్వజమెత్తారు. ఢిల్లీ పీఠాన్ని కదిలించేంత విషయం తన దగ్గర ఉందని, రాబోయే రోజుల్లో అవన్నీ బయటపడుతాయని కేసీఆర్ స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో భాగంగా చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఢిల్లీ నుంచి వస్తిరి. దొంగతనంగా ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేసిరి. దొరికిరి. ఇప్పుడు జైల్లోనే ఉండిరి. ఎవడో ఒకడు వచ్చి తలమాసినోడో తడిబట్టలతోని ప్రమాణం చేస్తావా? ఇంకొకడు వచ్చి పొడిబట్టలతోని ప్రమాణం చేస్తావా ఇది రాజకీయమా దొరికిన దొంగలు జైల్లో ఉన్నరు. నేను ఎక్కువ మాట్లాడలేకపోతున్నా. ఎందుకంటే నేను రాజ్యాంగబద్ధమైన ముఖ్యమైన పదవిలో ఉన్నా. కేసు న్యాయస్థానాల్లో ఉంది. తెలుతది. నేను మాట్లాడితే దాన్ని ప్రభావితం చేసినా అంటారు. అందుకే ఆ విషయం నేను ఎక్కువ చెప్తలేను. కానీ ఒక్కమాట చెప్తున్నా సూచనప్రాయంగా. నిన్నామొన్న మీరు టీవీల్లో చూసింది గింతే. కానీ దొరికిన దొంగ ఇంత ఉన్నది. ఢిల్లీ పీఠమే దుమ్ము దుమ్ము రేగిపోయే పరిస్థితి ఉన్నది. రాబోయే రోజుల్లో అవన్నీ బయటపడుతాయి.

ఈ దుర్మార్గులను కూకటివేళ్లతో పీకేసి, బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప ఈ భారతదేశానికి నివృత్తి లేదు. భారతదేశానికి నిష్కృతి లేదు. ఈ మతోన్మాదులు, పెట్టుబడిదారుల తొత్తులు, ఈ పిచ్చి వ్యక్తులు, అరాచకం సృష్టించే వ్యక్తులు, ప్రజాస్వామికంగా గెలిచిన ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా కూలగొట్టే దుర్మార్గులను తన్ని తరిమేయకపోతే, సాగనంపకపోతే ఈ దేశం బాగుపడదు. దయచేసి మీరందరూ కూడా ఆలోచించాలి అని ఓటర్లకు కేసీఆర్ సూచించారు.

సీబీఐ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 30: సీబీఐ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. కేంద్ర దర్యాప్తు సంస్థ రాష్ట్రంలో ఏ కేసులోనైనా దర్యాప్తు చేయాలంటే ఇకపై ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సిందే. దర్యాప్తు కోసం సీబీఐకి గతంలో ఇచ్చిన అనుమతిని ప్రభుత్వం వెనక్కి తీసుకున్నది. ఈ మేరకు ఆగస్టు 30న రాష్ట్ర ప్రభుత్వం జీఓ 51ని జారీచేసింది. ఇక ఏ కేసులోనైనా సీబీఐ దర్యాప్తు చేయాలంటే.. జీవో 51 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సింది.

తెలంగాణకు అలర్ట్.. రెండ్రోజులపాటు వర్షాలుంటాయని హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 30:రాష్ట్రానికి రెండురోజుల పాటు వర్ష సూచన ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 31, నవంబర్ 1న రాష్ట్రంలోని పలు చోట్ల వర్షాలు పడుతాయని పేర్కొంది. ఆగ్నేయ ద్వీపకల్ప దిక్కున శనివారం నుంచి ఈశాన్య రుతుపవనాల వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున పలు చోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. శనివారమే తమిళనాడు తీరం పాండిచ్చేరి, కరైకాల్, దక్షిణ కోస్తాంధ్ర ప్రదేశ్‌లోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించాయని తెలిపింది. గాలులు ఈశాన్య, తూర్పు దిక్కుల నుంచి తెలంగాణలోకి వీస్తాయని వెల్లడించింది. 1న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, మహబూ బాబాద్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గుతాయని తెలిపింది.నవంబరు రెండోవారం నుంచి చలి తీవ్రత పెరగ నుందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రెండు రోజులుగా చలి తీవ్రత కాస్త తగ్గిందని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు 15 జిల్లాలో సాధారణం కంటే తక్కువగా నమోదు కాగా? అత్యల్పంగా కుమ్రంభీం ఆసీఫాబాద్ జిల్లా సిర్పూరు (యూ)లో 12.5 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాగల మూడు రోజుల్లో హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

12న జాతీయ లోక్ అదాలత్

హైదరాబాద్, అక్టోబర్ 30:నవంబర్ 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్ జ్యుడీషియల్ అధికారులు, లాయర్లు, వివిధ బ్యాంకుల అధికారులు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్‌తో శనివారం సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో జడ్జి పాపిరెడ్డి మాట్లాడుతూ.. నవంబర్ 12న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒకరూ కృషి చేయాలని కోరారు.

అలాగే, బ్యాంక్ అధికారులతో పాటు ఇతర పార్టీలకు నోటీసులు జారీ చేసి, అధిక సంఖ్యలో ఎన్.ఐ. చట్టం (చర్చించదగినవి), చెక్ బౌన్స్ కేసులను లోక్ అదాలత్‌లో పూర్తయ్యేలా చూడాలన్నారు.

అధిక సంఖ్యలో కంపౌండబుల్ క్రిమినల్, కుటుంబ ఈ సమావేశంలో 1వ అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కుష, చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దుర్గాప్రసాద్, మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైస్వాల్ లోక్ అదాలత్‌కు వెళ్లేవారికి పలు సూచనలు, పరిషారాలు తెలియజేశారు.

సత్వర న్యాయం, కేసుల పరిషారానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనోరంజన్ కోర్టు కాంప్లెక్స్ జ్యూడీషియల్ ఆఫీసర్లు, బ్యాంక్ అధికారులు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నిప్పులు

నల్లగొండ, అక్టోబర్ 30: మునుగోడు ఉప ఎన్నిక బరిలో ఉన్న బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నిప్పులు చెరిగారు. చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. ఈ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

ఈ ఎన్నికలో ధర్మయుద్ధం చేస్తున్నాని రాజగోపాల్ రెడ్డి చెబుతున్నాడు. ధర్మం అనే పదం కోమటిరెడ్డి బ్రదర్స్ నోటి నుంచి వెంట వస్తే అదే ధర్మం సిగ్గుతో తల వంచుకుంటున్నది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్. కానీ బీజేపీకి స్టార్ క్యాంపెయినర్‌గా మారాడు. అన్నదమ్ములిద్దరికీ గుణపాఠం చెప్పాల్సిన కర్తవ్యం మునుగోడు నియోజకవర్గ ప్రజలకు ఉందన్నారు. కమ్యూనిస్టులు అమ్ముడు పోయారనడం సరికాదు. రాజగోపాల్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి. అదుపుతప్పితే నాలుక చీరేస్తాం. గుర్తు పెట్టుకో. మాకు అభిమానులు ఉన్నారు. మేం అమ్ముడుపోలేదు. మేం పార్టీ మారలేదు. నీచ సంస్కృతితో రూ. 18 వేల కోట్లకు అమ్ముడుపోయావు. రాజగోపాల్ రెడ్డికి ఆత్మ లేదు.. గౌరవం లేదు.. పనికిమాలిన మాటలు చెప్పడం సరికాదు.

గెలిపించిన ప్రజలను మోసం పార్టీ మారిన రాజగోపాల్ రెడ్డి ప్రజలకు చేసిందేమిటి? అని ప్రశ్నించారు. దొంగ ప్రమాణాలు చేశావని తెలిస్తే నరసింహస్వామి కూడా క్షమించడని బండి సంజయ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. భవిష్యత్‌లో జరగబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్, కమ్యూనిస్టులు కలిసి పని చేస్తారు. ఈ దేశంలో హిందువులు, ముస్లింలు కలవొద్దా? హిందూ మతంపై భక్తి ఉంటే.. దొంగ పనులు ఎందుకు చేస్తున్నారు. స్వాములు, నన్నానులు, మఠాధిపతులకు ఫామ్ హౌజ్‌ల్లో ఏం పని అని ప్రశ్నించారు. 8 రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేసింది బీజేపీ ప్రభుత్వం. కేంద్రంలో హోంశాఖకు అమిత్ షా లాంటి వ్యక్తి మంత్రి కావడం మన దురదృష్టమన్నారు. ఇక తెలంగాణ మీద పడ్డారు. కానీ తెలంగాణలో ఆ కుట్రలు ఫలించలేదు. తెలంగాణ గడ్డ మీద మీ ఆటలు సాగనివ్వం.



జగదీశ్ రెడ్డిని ఎందుకు నిషేధించారు..? కేసీఆర్ సూటి ప్రశ్న

నల్లగొండ, అక్టోబర్ 30: విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి బంగారిగడ్డ బహిరంగ సభలో లేకపోవడాన్ని సీఎం కేసీఆర్ ప్రస్తావించారు.

చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. జగదీశ్ రెడ్డితో తనకు అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

మంత్రి జగదీశ్ రెడ్డి లేకుండా గత 20 ఏండ్లలో ఏ సభలో కూడా మాట్లాడలేదని సీఎం గుర్తు చేశారు. 2001 నుంచి ఆయన ఉద్యమంలో ఉన్నోడు. నేను ఇక్కడకు వచ్చే ముందు బాధతో వచ్చాను. ఏం తప్పు చేసిండు జగదీశ్ రెడ్డి. ఎందుకు పంపించారు ఇక్కడ్నుంచి ఆయనను. ఎందుకు నిషేధించారు. ఆయన గుండాగిరి చేసిండా ఎవరినైనా కొట్టిండా దౌర్జన్యం చేసినమా అసలు టీఆర్ఎస్ పార్టీకి ఆ చరిత్ర ఉందా వామపక్షాలకు ఆ చరిత్ర ఉందా ఏం దౌర్జన్యం చేశామని ప్రశాంత వాతావరణంలో మా ప్రచారం మేం చేసుకుంటున్నాం. ఈ రోజు ఆ బాధ ఉంది అని కేసీఆర్ పేర్కొన్నారు.

నర్సింగ్ కళాశాలల అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్, అక్టోబర్ 30:రాష్ట్రంలో నర్సింగ్ కళాశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని డీఎంఈ డాక్టర్ రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. 'ద ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' (టీఎన్ఎఐ) రాష్ట్ర రెండో బైనియల్ సదస్సు శనివారం సనత్‌నగర్‌లోని జేఎంజే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఆడిటోరియంలో జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ నర్సింగ్ విభాగం ఇన్‌చార్జి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రొ. బి.విద్యుల్లత, టీఎస్ఎన్ఎంఐసీ రిజిస్ట్రార్ బి.విద్యావతి, టీఎన్ఎఐ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ఎం.రాజేశ్వరి, కార్యదర్శి టి.స్వరాజ్యవాణి, జేఎంజే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ సిస్టర్ బాంధవితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న 14 నర్సింగ్ కళాశాలలతో పాటు అదనంగా బీఎస్‌సీ, ఎంఎస్‌సీ నర్సింగ్ కళాశాలలను అభివృద్ధి చేస్తూ బీఎస్‌సీ, ఎంఎస్‌సీ స్థాయికి పెంచే దిశగా ప్రభుత్వ సమాలోచనలు చేస్తున్నదన్నారు. నర్సింగ్ విభాగానికి ప్రత్యేకంగా డైరెక్టరేట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలు కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉందని తెలిపారు. ఈ సదస్సులో టీఎన్ఎఐ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ సంఘమిత్ర సావంత్, దక్షిణ ప్రాంత ఉపాధ్యక్షురాలు డాక్టర్ జెనీ కెంప్‌లతో పాటు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

సంతృప్తి కరువైన జీవితం నరకప్రాయం

(డెన్నిస్ ప్రాగర్ విశ్లేషించిన 'మిస్సింగ్ టైల్స్ సిండ్రోమ్' ఆధారంగా)

మన జీవితాలు భగవంతుడు ప్రసాదించిన అద్భుత వరాలే. ఒకే చిన్న గదిలో జీవించే వ్యక్తులు అమితానంద డోలికల్లో తేలియాడుతుంటారు. అత్యంత ధనవంతుల్లో ఎందరో ఆనందానికి దూరంగా భారంగా బతుకుతున్నారు. నా మిత్రుడికి ఖరీదైన ఆపిల్ ఫోన్ ఉంది, నా వద్ద చవక డబ్బా ఫోన్ మాత్రమే ఉంది. మా బంధువుకు పెద్ద బంగళా ఉంది, మాది రెండు గదుల పెంకుటిల్లు మాత్రమే. నా స్నేహితుడు నిత్యం ఖరీదైన డ్రెస్సులు వేస్తాడు, నా వద్ద అవి లేవు. ఇలాంటి విపరీతమైన అసమంజస ఆలోచనలు మన మనసును చెదలు వలె తొలుస్తాయి.

ఆనందంగా జీవించడం ఓ అద్భుత కళ:

ఆనందంగా జీవించమనేది ఓ అద్భుత కళ. మన సామర్థ్యాలు, నైపుణ్యాలకు పదును పెడుతూ, లక్ష్యాలను ఛేదిస్తూ సుఖ సంతోషాల దుప్పట్లు కప్పుకొని జీవితాన్ని ఆస్వాదించడానికి అడుగులు వేయాలి. మనకు ఉన్న దానితో తృప్తి పడని కలికాలం నడుస్తోంది. ఆకాశానికి నిచ్చెన వేయడం, అర్హతకు మించి వాటిపై అత్యాశ పడడం, గోరంత శ్రమ చేసి కొండంత ఆశించడం పరిపాటైంది. అసాధ్యమని తెలిసి విఫలయత్నం చేయడమే జీవిత పరమార్థం అని అర్థం చేసుకుంటున్నాం. మనకు అందుబాటులో ఉన్న వస్తువులు, సౌకర్యాలు, వనరులతో తృప్తి చెందక, లేని దాని కోసం దురాశతో అర్రులు చాస్తూ సంతోషమయ జీవితాలను దుఃఖ సంద్రంలో ముంచుతున్నాం. అర్హత లేని దాని కోసం తపిస్తూ, చేతుల్లో/మనసుల్లో ఉన్న ఆనంద వనరులను మరిచి దిగులును మోస్తున్నాం. మన చుట్టు ఉన్న సౌకర్యాలను, వనరులను, ఆస్తులను ఆనందంగా అనుభవించుట మరిచిన నవ్య డిజిటల్ మనిషి లేని దాని కోసం తలచి, వగచి, చింతిస్తూ విఫలయత్నం చేసి, అపజయం మూటకట్టుకొని బతుకులను నిరాశలో ఈడ్చుతున్నారు.

మిస్సింగ్ టైల్స్ సిండ్రోమ్:

మనకు ఎన్నో కోరికలు ఉంటాయి, కొన్ని మాత్రమే సాకారమవుతాయి. మనకు సాధ్యంకాని కోరికలను మదిలో తలచి మనసులో ఉన్న సంతోష క్షణాలను వృధా చేసుకుంటున్నాం. ఆనందానికి అంతు లేదు, దురాశకు మించిన రోగం లేదు. సంతృప్తికి మించిన సంపద లేదు. ఎవరి జీవితం పరిపూర్ణం కాదు. పరిపూర్ణత (ఫర్ఫెక్షన్) సాధించడానికి చేసే ప్రయత్నంలో మనిషి ఉత్తమ స్థితికి(ఎక్సలెన్స్) చేరుకుంటాడు. కొందరు ప్రదర్శించే విపరీత మనో వికల స్థితిని 'డెన్నిస్ ప్రాగర్' విశ్లేషిస్తూ, మనకు ఉన్న దానితో సంతృప్తి చెందడం మరిచిన మానవుడు, తనది కానిది, తనకు లేనిది, తన అర్హతకు తగని దాని కోసం దురాశ పడుతూ నీరసం, నిరాశలను అనుభవించడాన్ని "మిస్సింగ్ టైల్ సిండ్రోమ్" అని నామకరణం చేశాడు. సిండ్రోమ్ అనగా బహువ్యాధి లక్షణం. మనది కానిది, మనకు లేని దాని కోసం కాలయాపన చేస్తున్న మనుషులు ఉన్న వాటిలో సంతోషాలను వెతుక్కోవడం మరిచి పోతున్నారు. ఒక అత్యద్భుత రాజ మందిరంలోకి తొలిసారి అడుగిడిన సామాన్యుడు ఆ మందిరంలోని తళతళ మెరిసే ఫర్నీచర్, సోఫాలు, గోడలపై అందమైన పేయింటింగ్‌లు/పోస్టర్లు, పై కప్పుకు వేళాడుతున్న షాండ్లిర్స్, ఖరీదైన కర్టెన్ల కదలికలు, ధగధగ మెరిసే విద్యుత్ దీపాలు, పై కప్పున అతికించిన అందమైన ఇటాలియన్ మెసాయిక్ టైల్స్ లాంటి అందాల విందులను ఆరగిస్తూ అమితానందంలో మునిగి తేలుతుంటాడు. పై కప్పుకు అలంకరించిన వేల టైల్స్ అందాలను చూస్తూనే, నిర్మించిన శ్రామికుడి కళను చూసి మనసులోనే ఆనందపారవశ్యంతో మునిగి పోతాడు. ఆ సువిశాల అందాల మేడ పై కప్పును అన్ని వైపులా చూస్తున్న ఆ వ్యక్తి ఓ మూలన ఒక టైల్ మిస్సైనట్లు గమనించిన మరు క్షణమే తన ముఖంలో ఆనందం మాయమై నిరుత్సాహ మురుగులో పడిపోతాడు. అందంగా అమర్చిన వేల టైల్స్‌ను చూస్తూ ఆనందపడక, పై కప్పులో మిస్సైన ఒక్క టైల్ స్థానాన్ని చూసి నిరాశ పడడం విచిత్రంగా తోస్తున్నది. ఇలా మన జీవితాల్లో కూడా మనకు దేవుడు ప్రసాదించిన పలు సౌకర్యాలతో తృప్తి పడుతూ ఆనంద పడడం నేర్చుకోవడానికి బదులు, అందుబాటులో లేని, ప్రయత్నించినా దొరకని వనరులను తలచుకుంటూ మన బతుకుల్ని చీకటిమయం చేసుకుంటున్నాం.

మిస్సింగ్ టైల్స్ సిండ్రోమ్ అవలక్షణాలు :

మన దగ్గర లేనివి, మన అర్హతకు మించిన వాటి కోసం నిరంతరం దురాశ పడుతూ జీవితాలను నరకప్రాయం చేసుకునే వ్యక్తులకు పలు శారీరక, మానసిక అనారోగ్య లక్షణాలు వేదిస్తాయి. అసంతృప్తి, సంతోష లేమి, ఆందోళన, పశ్చాత్తాపపడం, నిస్సహాయత, ఆత్మన్యూనత, విచారం, నిరాశ, నీరసం, కృతజ్ఞత లేకపోవడం లాంటి అవలక్షణాలు కనిపిస్తాయి.

మిస్సింగ్ టైల్ సిండ్రోమ్ నుంచి బయటపడే మార్గాలు:

భగవంతుడు అందించిన వనరులతో తృప్తి పడుతూ కృతజ్ఞతాపూర్వకంగా ఉన్నవారిలో ఆనందం వెల్లివిరుస్తుంది. అనుకున్నవి అన్ని జరగవని, ప్రాప్తమైనవే మనకు దక్కుతాయని సంతృప్తి చెందడమే విజ్ఞుల పని అని గమనించాలి. మనకు ఉన్న దానితో సంతృప్తి పడడం ఉత్తమమైన, సంతోషకరమయిన జీవన మార్గం అని తెలుసుకుందాం. అన్ని నాకే కావాలనే ఆలోచన అనారోగ్య కారకమని తెలుసుకోవాలి. అత్యాశ అనర్థదాయకం. దురాశ చెదలు వలె మన శరీరంపై దాడి చేస్తుంది. ఇతరులను చూసి ఈర్ష్య పడడం అర్థరహితం, అవాంఛనీయం. ఇలాంటి ప్రతికూల ప్రవర్తనతో నిరాశ ఆవహించిన బతుకుల్లో ఆనందం అదృశ్యం అవుతుంది. ఆనందమే ఆరోగ్యం, ఆరోగ్యమే మహాభాగ్యం. ఆశావహ దృక్పథమే ఆనందానికి హేతువు అవుతుంది. నాకు లేదనే నిరాశ ముదిరితే దొంతనాలు, దోపిడీలు, హత్యలకు కూడా దారి తీయవచ్చు. మనది కానిది, మనకు లేని దాని గూర్చి మరిచిపోదాం. మనకు లేని దాని కోసం ప్రయత్నం చేయడం మానవ ధర్మం. ఈ ప్రయత్నం విజయవంతం అయితే సంతోషం, విఫలమైతే మరో మార్గాన్ని వెతుకుదాం. మనకు అసాధ్యమైన దాని కోసం సమయం వెచ్చించడం అవివేకం. మనకు లేని దానికి ప్రత్యామ్నాయాన్ని అన్వేషిద్దాం. సాధ్యకాని వాటిని మరిచి పోవడం ఉత్తమం.

మన ముందు అందుబాటులో ఉన్న వాటితో ప్రేమగా, ఆనందంగా జీవించడమే ఉత్తమ మనిషి పని. కృతజ్ఞత భావమే ఆనంద రహస్యం. ఆనందంగా ఉండే వారందరూ కృతజ్ఞత గుణంతో ఉంటారు. కృతఘ్నులు సాధారణంగా ఆనందాన్ని కోల్పోతూ నిరాశల తుఫానులో కొట్టుకుపోతారు. ఆనందమయ జీవితానికి అడ్డుగా నిలుస్తున్న మిస్సింగ్ టైల్(లేని సౌకర్యం)ను గమనించి దూరంగా ఉందాం. మన ముందున్న అనేక టైల్స్(వనరులు/వసతులు/వస్తువు)ను చూస్తూ, అనుభవిస్తూ సంతోష సాగరంలో ఈదుదాం. మనకు దేవుడు ప్రసాదించిన వనరులతో సంతృప్తికరంగా, కృతజ్ఞతాపూర్వకంగా జీవిద్దాం. మన వద్ద లేని దాని కోసం వెంపర్లాడవద్దు. ఆనందాన్ని వస్తువులో వెతక వద్దు, మనసులో దాచుకుందాం. సుఖంగా ఉన్న వారందరూ సంతోషంగా లేరని, ఆనందంగా ఉండే వారు గుడిసెలోనైనా సుఖంగా నిద్రిస్తారని మరువరాదు.

మనకు లేని వనరుల కోసం అత్యాశ పడితే ఆనందం హరిస్తుంది. మన చేతుల్లో ఉన్నదే మన సంతోష కారణం కావాలని కోరుకుందాం, ఆనంద డోలికల్లో విహరిద్దాం, సుఖసంతోషాల ఊయల్లో తేలియాడుదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

జమ్ము & కాశ్మీర్ లోని రాజౌరి సెక్టార్ లోని కీలక పోస్ట్ లను సందర్శించిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్ – త్రివిధ దళాధిపతి) అక్టోబర్ 24, 2022న వైట్ నైట్ కార్ప్స్ కమాండర్ లెఫ్టనెంట్ జనరల్ మంజిందర్ సింగ్ తో కలిసి జమ్ము డ కాశ్మీర్ లోని రాజౌరీ సెక్టర్ లో కీలక పోస్టులను సందర్శించి ఫ్రంట్ లైన్లలో (శత్రువులకు సమీపంగా) నియమితులైన సైనికులతో కలిసి దీపావళిని జరుపుకున్నారు. దేశ సేవలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వీరులకు స్మారక స్థలమైన నౌషెరా సెక్టార్ లోని నమన్ స్థల్ లో పుష్పగుచ్ఛాన్ని ఉంచి వారికి నివాళులు అర్పించారు.

లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్ ఒసి –నియంత్రణ రేఖ) వెంట గల భద్రతా దృశ్యాన్ని, ప్రస్తుత కార్యనిర్వాహక పరిస్థితిని గురించి ఫీల్డ్ కమాండర్లు జనరల్ అనిల్ చౌహాన్ కు వివరించారు. ఆ ప్రాంతంలో భౌగోళిక, వాతావరణ పరిస్థితులు సవాళ్ళతో కూడుకున్నవైనప్పటికీ చేపట్టిన రక్షణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, కార్యాచరణ సంసిద్ధతను కూడా ఆయన సమీక్షించారు.

దళాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, భారతీయ సైన్యం ధైర్యసాహసాలు, శౌర్యం వంటి గొప్ప సంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని సిడిఎస్ ఉద్బోధించారు. అత్యున్నత స్థాయి కార్యాచరణ సంసిద్ధత అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. సవాళ్ళతో కూడిన పరిస్థితుల్లో ఫ్రంట్ లైన్లలో మోహరించిన దళాలకు దీపావళి సందర్భంగా సిడిఎస్ పర్యటన గొప్ప నైతిక స్థైర్యాన్ని ఇచ్చింది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెబుతున్న విధంగా ఏ2047 భారతదేశం నిర్మాణాన్ని కొత్త యువ ఓటర్లు శాసిస్తారు .. కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చెబుతున్న విధంగా ఏ2047 భారతదేశం నిర్మాణాన్ని కొత్త యువ ఓటర్లు శాసిస్తారని కేంద్ర (స్వతంత్ర బాధ్యత)శాస్త్ర సాంకేతిక, భూ శాస్త్ర, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్లు, అణుశాస్త్రం, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ఉత్తరప్రదేశ్ లోని మొరాదాబాద్‌లో కొత్త మరియు యువ ఓటర్లను ఉద్దేశించి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈ రోజు మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం ఓటర్లలో 18–30 ఏళ్ల మధ్య వయస్సులో ఉన్న దాదాపు 55 మిలియన్ల మంది యువకులు మరియు మహిళలు ఉన్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్లలో వీరి సంఖ్య దాదాపు 37% వరకు ఉందని అన్నారు.

10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇటీవల రోజ్‌గార్ మేళా ప్రారంభించారని యువ ఓటర్లకు డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉద్యోగాలు పొందిన 75,000 మందికి నియామక పత్రాలు అందించారని అన్నారు. 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతుందని డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడం దాదాపు అసాధ్యమని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. పరిస్థితిని గుర్తించి యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా అంకుర సంస్థలు, ఇతర వ్యవస్థాపక మార్గాలపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

ఎక్కువ ఉపాధి అవకాశాలు అందించే వ్యవసాయ, ప్రైవేటు రంగం, ఎంఎస్ఎంఈ వంటి రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానమంత్రి సూచించారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించేందుకు ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని అన్నారు. పరిశ్రమల అవసరాలు దృష్టిలో ఉంచుకుని శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇంతవరకు దేశవ్యాప్తంగా 1.25 కోట్ల మందికి వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ప్రభుత్వం అనుసరిస్తున్న సరళీకృత విధానాల వల్ల దేశంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరిగాయని డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సరళీకృత డ్రోన్ విధానం అమలు, అంతరిక్ష రంగాన్ని ప్రైవేటు రంగానికి అందుబాటులోకి తేవడం, ముద్ర యోజన కింద అందించిన 20 లక్షల కోట్ల విలువ చేసే రుణాల వల్ల యువతకి అపారమైన కొత్త అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని మంత్రి వివరించారు.

2014 లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి యువశక్తి అభివృద్ధికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు." 2018 జనవరి 1 సాధారణ రోజు కాదు. ఈ దశాబ్దంలో జన్మించిన వారు 18 వ సంవత్సరంలోకి అడుగుపెడతారు. వీరి జీవితాల్లో 2018 నిర్ణయాత్మక సంవత్సరంగా ఉంటుంది. 21వ శతాబ్దంలో మన దేశ విధి (భాగ్య విధాత) సృష్టికర్తలు కాబోతున్నారు. నేను ఈ యువకులందరినీ హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను, వారిని గుర్తించి వారికి నా నివాళులర్పిస్తున్నాను. మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే అవకాశం మీకు ఉంది. గర్వించదగిన దేశం దాని అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని మిమ్మల్ని ఆహ్వానిస్తుంది". అంటూ 2017 ఆగస్టు 15 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు.

2019 ఎన్నికల్లో ఓటు వేసేందుకు కొత్తగా 133 మిలియన్ మంది ప్రజలు హక్కు పొందారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారిలో 70 మిలియన్ల మంది యువకులు మరియు 63 మిలియన్ల మంది యువతులు ఉన్నారని అన్నారు. 72% మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు అని మంత్రి వివరించారు. 2024 నాటికి 140 మిలియన్ మంది కొత్తగా ఓటు హక్కు పొందే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భారతదేశ భౌగోళిక పరిస్థితి వల్ల అందుబాటులోకి వచ్చే అవకాశం వృధాగా పోకూడదని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

ఓటు వేసే 18 సంవత్సరాలు.వయస్సు వచ్చే వరకు వేచి ఉండకుండా 17 ఏళ్లు పైబడిన వారు ఓటర్ల జాబితాలో చేరేందుకు ముందస్తుగా దరఖాస్తు చేసుకోవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం భారత ఎన్నికల సంఘం ఈ ఏడాది జూలైలో ప్రకటించిన విషయాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ యువతకు, పరిపాలన యంత్రాంగానికి గుర్తు చేశారు. కేవలం జనవరి 1 మాత్రమే కాకుండా ఏప్రిల్ 1, జూలై 1 మరియు అక్టోబర్ 1వ తేదీల్లో మూడు తదుపరి అర్హత తేదీలకు సంబంధించి యువత తమ ముందస్తు దరఖాస్తు దాఖలు చేయడానికి సాంకేతిక ఆధారిత పరిష్కారాలు రూపొందించాలని ఎన్నికల సంఘం అన్ని రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు మరియు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించింది. ఏడాదిలో 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు పొందేందుకు ఎన్నికల సంఘం అమలు చేస్తున్న విధానాలు దోహదపడతాయని మంత్రి చెప్పారు, దీని కోసం ఇటీవల త్రైమాసిక ఓటర్ల నమోదును అనుమతించడానికి సవరణలు చేయబడ్డాయి.

"డబుల్ ఇంజన్ సర్కార్" అభివృద్ధి కార్యక్రమాలు మరియు విజయాల గురించి యువతకు అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం మరియు యుపి ప్రభుత్వం సంయుక్తంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలల్లో 'యువ విజయ్ సంకల్ప్ ర్యాలీ' ని నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. .

బొగ్గు మంత్రిత్వ శాఖ & అనుబంధ సంస్థల ద్వారా స్వచ్ఛతా ఉద్యమం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:బొగ్గు మంత్రిత్వ శాఖ మరియు దాని అనుబంధ సంస్థలలో ప్రత్యేక స్వచ్ఛతా ఉద్యమం 2.0లో భాగంగా ఎంఓసి మరియు దాని అనుబంధ సంస్థలు అనుసరించిన కొన్ని ఉత్తమ అభ్యాసాలు జాబితా చేయబడ్డాయి:

స్వచ్ఛతా ఉద్యమంలో కొన్ని ఉత్తమ అభ్యాసాల్లో భాగంగా హైదరాబాద్ ఎన్‌సిసిఎల్‌లోని కొత్తగూడెం ఏరియా స్క్రాప్ యార్డ్ క్రాప్ ల్యాండ్‌గా మార్చబడింది.

ఒడిశాలోని ఎంసిఎల్ అన్ని కాలనీలకు కాల్ సెంటర్ ఏర్పాటు చేయబడింది. ఎంసీఎల్ ఒడిశాలోని మొత్తం 37 కాలనీల ఏఎంసీ పనులు కాల్ సెంటర్‌తో అనుసంధానించబడ్డాయి మరియు కాల్ సెంటర్ ద్వారా ఫిర్యాదుల పరిష్కారం జరుగుతుంది.

రాంచీ సమీపంలోని పాఠశాలలు/గ్రామాల్లో ఆరోగ్యం, పరిశుభ్రతపై సిసిఎల్ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అలాగే చెత్తను మెరుగైన పద్ధతుల్లో సేకరించేందుకు సమీపంలోని ప్రాంతాలు/పాఠశాలలకు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేస్తోంది.

నాగ్‌పూర్ కాలనీలు, గ్రామాలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ర్యాలీలు, నుక్కడ్ నాటక్, పాఠశాల పిల్లలకు పోటీలు మొదలైన వాటి రూపంలో డబ్ల్యూసిఎల్ పరిశుభ్రత/అవగాహన డ్రైవ్‌లను నిర్వహించింది.

ప్రత్యేక స్వచ్ఛతా ఉద్యమం 2.0లో భాగంగా ఎస్ఈసిఎల్ భట్‌గావ్‌లో 0.5 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన మురుగునీటి శుద్ధి కర్మాగారాన్ని (ఎస్‌టిపి) భట్‌గావ్ విధానసభ ఎమ్మెల్యే శ్రీ పరస్నాథ్ రాజ్వాడే ప్రారంభించారు.

కాలనీల నుండి గృహ వ్యర్థాలను ప్రతిరోజూ ట్రై–సైకిల్/ట్రక్కులో సేకరించి మున్సిపాలిటీ గుర్తించిన ప్రదేశాలలో వేరుచేయడం జరుగుతుంది. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారం అధీకృత రీసైక్లర్‌లకు బయో మెడికల్ వేస్ట్ అందించబడుతుంది.

పర్యావరణ నష్టాన్ని నివారించడానికి ప్రమాదకర డ ఈ–వ్యర్థాల స్క్రాప్ మెటీరియల్‌లను ప్రత్యేకంగా మూసి ఉన్న ప్రాంగణంలో ఉంచుతారు. పర్యావరణ పరిరక్షణ మార్గదర్శకాలను అనుసరించి ఈ వ్యర్థాల తొలగింపు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరుగుతుంది. ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్ 2016 ప్రకారం ఉపయోగించిన నూనె, బ్యాటరీలు మరియు ఖాళీ ఆయిల్ బ్యారెల్స్ వంటి ప్రమాదకర వ్యర్థాలను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధీకృత రీసైక్లర్‌లకు అందజేస్తారు.

ఉత్పత్తి చేయబడిన బయోమెడికల్ వ్యర్థాలు (ఆసుపత్రులు మరియు డిస్పెన్సరీలు) సూచించిన నిబంధనల ప్రకారం పసుపు, ఎరుపు, తెలుపు, నీలం మరియు నలుపు వంటి రంగు కోడెడ్ బ్యాగ్‌లలో వర్గీకరించబడతాయి మరియు అధీకృత వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాట్ల ద్వారా సురక్షితంగా తొలగించబడతాయి.

ముక్తి మిషన్ వ్యవస్థాపకురాలు శ్రీమతి రష్మీ సాహో ముఖ్య వక్తగా చేరడంతో ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లా ధన్‌కౌడ బ్లాక్‌లోని బసంత్‌పూర్ గ్రామంలో గ్రామీణ మహిళలకు మానసిక ఆరోగ్యం డ వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన శిబిరం నిర్వహించబడింది.

స్వచ్ఛతా రథ్‌ల ద్వారా పరిశుభ్రతపై అవగాహన: పరిశుభ్రత మరియు పారిశుధ్యం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎన్‌సిఎల్,ఎంపీ స్వచ్ఛతా రథ్‌లను ఏర్పాటు చేసింది.

వాల్ పెయింటింగ్ అనేది ఒక శక్తివంతమైన కమ్యూనికేషన్ సాధనం, ఇది పరిశుభ్రత సందేశాన్ని అందించడానికి ఎన్‌సిఎల్‌లో ఉపయోగించబడుతుంది. పరిశుభ్రమైన పరిసరాలను నిర్వహించడం పట్ల అభ్యాసాలను పాటించేలా ప్రజలను ప్రేరేపించడంలో అది సృష్టించే ప్రభావం యొక్క పరిమాణాన్ని ఎన్‌సిఎల్ పూర్తిగా అర్థం చేసుకుంది.

ప్రజలకు సందేశాన్ని తెలియజేయడానికి శక్తివంతమైన సాధనాల్లో డిస్‌ప్లే బ్యానర్‌లు ఒకటి. కీలకమైన ప్రదేశాలలో బ్యానర్‌లను ఉంచడం, స్వచ్ఛతా రథ్‌లో ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా సందేశాన్ని ప్రదర్శించడం వంటి విభిన్న మార్గాల ద్వారా సందేశాలను ప్రదర్శించడంలో ఎన్‌సిఎల్ కొన్ని వినూత్న ఆలోచనలను కూడా అవలంబించింది.

నుక్కడ్ నాటకం అనేది ప్రజలలో సామాజిక స్పృహ కలిగించడానికి ప్రదర్శించే ఒక కళారూపం. భారతీయ సమాజంలో సామాజిక అవగాహన సాధనంలో నుక్కడ్ నాటకాలు ఎల్లప్పుడూ అంతర్భాగంగా ఉన్నాయి. వివిధ ప్రాంతాలు/యూనిట్లలో ఎన్‌సిఎల్ నుక్కడ్ నాటకాలను నిర్వహిస్తోంది.వ్యక్తిగత పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రదర్శించడానికి సెమినార్లు మరియు కౌన్సెలింగ్ సెషన్‌లను ఎన్‌సిఎల్ నిర్వహిస్తోంది. ఇది పరిశుభ్రమైన కార్యాలయం మరియు నివాస వసతిని నిర్వహించడానికి సమగ్ర శుభ్రపరచడం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంది.

కతర్ అమీర్ శ్రీ అమీర్ తమీమ్ బిన్హమాద్ అల్ థానీ తో మాట్లాడిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కతర్ దేశ అమీరు శ్రీ అమీర్ తమీమ్ బిన్ హమాద్ అల్ థానీ తో మాట్లాడారు. దీపావళి పండుగ సందర్భం లో కృపాపూర్వక శుభాకాంక్షల ను తెలియజేసినందుకు గాను అమీరు కు ప్రధాన మంత్రి ధన్యవాదాల ను పలికారు. కతర్ లో జరుగనున్న ఫీఫా వరల్డ్ కప్ ఫలప్రదం కావాలి అంటూ శ్రీ నరేంద్ర మోదీ తన శుభాకాంక్షల ను కూడా వ్యక్తంచేశారు.

"కతర్ యొక్క అమీరు శ్రీ Amir @TamimBinHamad తో సంభాషించినందుకు నేను సంతోషిస్తున్నాను. దీపావళి సందర్భం లో వారు వారి యొక్క కృపాభరితమైన టువంటి శుభకామనల ను అందించి నందుకు గాను వారి కి నేను ధన్యవాదాల ను వ్యక్తం చేశాను. అంతేకాకుండా కతర్ లో జరుగ బోయేటటువంటి ఏఈఎఈంచినీతీశ్రీటఅబీజూ సఫలం కావాలి అంటూ నా యొక్క శుభాకాంక్షల ను కూడా తెలియజేశాను.

తిరుమలలో భక్తుల రద్దీ కొండంత..

తిరుపతి, అక్టోబర్ 30: కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు తిరుమలకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు రద్దీ పెరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తిరుమల పరిసర ప్రాంతాల్లో ఉన్న అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. వీరికి 20 గంటల్లో దర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 84,878 మంది భక్తులు దర్శించుకోగా 41,016 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.86 కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు.

అరసం కథా స్రవంతి
10 కథా సంపుటాల ఆవిష్కరణ

1. కనుపర్తి వరలక్ష్మమ్మ కథలు
2. తాక్లూరు నాగేశ్వరరావు కథలు
3. శశిశ్రీ కథలు
4. శాంతి నారాయణ కథలు
5. పెద్దింటి అశోక్‌కుమార్ కథలు
6. బలివాడ కాంతారావు కథలు
7. సతీష్ చందర్ కథలు
8. కరుణకుమార కథలు
9. వి.ఆర్.రాసాని కథలు
10. సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి కథలు

పది పుస్తకాల సెట్ ధర రూ. 670/-
ఆవిష్కరణ సందర్భంగా సెట్ రూ. 550/- మాత్రమే

తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం మరియు
తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో

కథా స్రవంతి సంపుటాల ఆవిష్కరణ సభ

సభాధ్యక్షులు : డా॥ రాపోలు సుదర్శన్
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ అరసం
ముఖ్య అతిథి & ఆవిష్కర్త : ఆచార్య ఎస్వీ సత్యనారాయణ
పూర్వ ఉపాధ్యక్షులు, పాట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
గౌరవ అతిథి : శ్రీ జూలూరు గౌరీశంకర్
అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమీ
విశిష్ట అతిథి : డా॥ ఏనుగు నరసింహారెడ్డి
అదనపు కలెక్టర్, మేడ్చల్ జిల్లా
ఆత్మీయ అతిథులు : డా॥ మామిడి హరికృష్ణ
సంచాలకులు, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ
పుస్తకాల పరిచయం : శ్రీ కె.పి.అశోక్ కుమార్, ప్రముఖ విమర్శకులు
ప్రత్యేక అతిథులు : శ్రీ సతీష్ చందర్, ప్రముఖ కవి, కథా రచయిత
శ్రీ పెద్దింటి అశోక్ కుమార్, ప్రముఖ కథా రచయిత
ప్రధాన సంపాదకులు : శ్రీ వల్లూరు శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి, ఆం.ప్ర. అరసం
వేదిక : రవీంద్రభారతి (మినీహాలు, మొదటి అంతస్థు), హైదరాబాదు
తేది & సమయం : తేది : 5-11-2022, శనివారం, సా॥ 6 గం॥లకు

అందరూ ఆహ్వానితులే

డా॥ పల్లేరు వీరాస్వామి
కార్యనిర్వాహక కార్యదర్శి, తెలంగాణ అరసం
9441779688

పిఐబి రీసెర్చ్ వింగ్ పనితీరును సమీక్షించిన ఐఐబి సెక్రటరీ - కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అపూర్వ చంద్ర మరియు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) ప్రిన్సిపల్ డైరెక్టర్ జనరల్ శ్రీ సత్యేంద్ర ప్రకాష్ ఈరోజు పిఐబికి చెందిన పరిశోధనా విభాగం ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో దాని పనితీరును సమీక్షించారు. ప్రభుత్వ నిర్ణయాలు మరియు విధానాలకు సంబంధించిన పూర్తి దృక్పథాన్ని మీడియాకు అందించడానికి రిఫరల్ విలువ కలిగిన పరిశోధనా సామగ్రి ద్వారా ప్రభుత్వ కమ్యూనికేషన్‌కు మద్దతు ఇవ్వాలనే దీర్ఘకాల అవసరాన్ని పరిష్కరించడానికి రీసెర్చ్ వింగ్ ఏర్పాటు చేయబడింది.

అక్టోబర్ 2021లో తన ప్రయాణాన్ని ప్రారంభించిన రీసెర్చ్ వింగ్.. మీడియాకు మరియు ప్రజలకు పిఐబి మరియు ఇతర అధికారిక మార్గాల ద్వారా సమాచార వ్యాప్తిని బలోపేతం చేయడానికి ప్రభుత్వ కార్యక్రమాలపై వాస్తవ ఆధారిత, పరిశోధించబడిన కంటెంట్‌ను అందిస్తుంది. ఈ విభాగం వివిధ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఉపయోగకరమైన ట్రాక్షన్‌ను గుర్తించి వివరణకర్తలు, ఫ్యాక్ట్‌షీట్‌లు, తరచుగా అడిగే ప్రశ్నలు, ఫీచర్లు మొదలైన వాటి రూపంలో దాదాపు 450 డాక్యుమెంట్‌లను రూపొందించింది.

తన సభ్యుల కోసం రిసెర్చ్ వింగ్ ఏర్పాటు చేసిన ఒకరోజు కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్‌ను కూడా శ్రీ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ కావడానికి ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై మరింత అవగాహన కల్పించేందుకు హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లో కమ్యూనికేషన్ కోసం కంటెంట్‌ను రూపొందించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. కనిపించే ఫలితాలతో వివిధ ప్రాజెక్ట్‌లలో అందించిన సహకారానికి అతను బృందాన్ని అభినందించారు. సమీప భవిష్యత్తులో దాని పనిని మరింత మెరుగుపరచడంలో సహాయపడటానికి విలువైన ఇన్‌పుట్‌లను అందించారు. వర్క్‌షాప్ ప్రారంభ సెషన్‌లో ఐఐబి మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ విక్రమ్ సహాయ్‌తో పాటు ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్‌కు చెందిన ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ గత సంవత్సరం చేపట్టిన అత్యంత ముఖ్యమైన కొత్త కార్యక్రమాలలో రీసెర్చ్ వింగ్ ఏర్పాటు ఒకటి. ప్రభుత్వ కమ్యూనికేషన్ డొమైన్‌లో విజయవంతంగా తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఇది ఏర్పరుచుకున్నట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ సత్యేంద్ర ప్రకాష్ మాట్లాడుతూ మీడియాకు మరియు ప్రజలకు జాతీయ ప్రాముఖ్యత ఉన్న సమస్యలపై సమగ్ర దృక్పథాన్ని అందించడానికి ప్రభుత్వ కమ్యూనికేషన్‌కు మద్దతు ఇవ్వడానికి పరిశోధన ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. వింగ్ నుండి పాత్రలు మరియు అంచనాలపై వెలుగునిస్తూ ఆయన పిఐబి ప్లాట్‌ఫారమ్ కంటెంట్ రిచ్, ఖచ్చితమైన, ఆకర్షణీయమైన మరియు పాఠకులకు ఆకర్షణీయంగా ఉండవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వ ప్రసారకులు తమ ఉత్పత్తి యొక్క తుది వినియోగదారుని దృష్టిని ఎప్పటికీ కోల్పోకూడదని ఆయన సూచించారు.

రీసెర్చ్ వింగ్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ ఆశిష్ గోయల్ రీసెర్చ్ వింగ్ స్థూలదృష్టిని సమర్పించారు. వింగ్ ప్రారంభ రోజుల నుండి ప్రస్తుత తేదీ వరకు ఉన్న పురోగతిని వివరించారు. గత సంవత్సరంలో చేసిన పని విభిన్న స్వభావాన్ని మరియు రాబోయే రోజుల కోసం ఊహించిన కోర్సును హైలైట్ చేశారు.

వర్క్‌షాప్‌లోని రెండు మధ్యాహ్న సెషన్‌లు రీసెర్చ్ వింగ్ బృందానికి వారి కంటెంట్‌కు ఎక్కువ విలువను జోడించగల కొత్త టూల్స్ మరియు కాన్సెప్ట్‌లను పరిచయం చేయడం ద్వారా వారి సామర్థ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎంసి) ప్రొఫెసర్ డాక్టర్ అనుభూతి యాదవ్ 'విజువల్ కమ్యూనికేషన్: టూల్స్ అండ్ స్కిల్స్' అనే సెషన్‌లో ప్రసంగించారు. టార్గెట్ ప్రేక్షకుల కోసం వాటిని మరింతగా ఆకట్టుకునేలా చేయడానికి పరిశోధనా పత్రాల దృశ్యమాన ఆకర్షణను పెంచే విభిన్న సాధనాలను ఆమె పరిచయం చేశారు. 'కమ్యూనికేషన్ రీసెర్చ్: మెథడాలజీ అండ్ టూల్స్' అనే కార్యక్రమంకూడా సెషన్ ద్వారా అందించబడింది. ఇందులో ఐఐఎంసి ప్రొఫెసర్ డాక్టర్ శాశ్వతి గోస్వామి మరియు ఐఐఎంసి రీసెర్చ్ ఆఫీసర్ శ్రీమతి అనన్య రాయ్ కమ్యూనికేషన్ రీసెర్చ్‌లోని సూక్ష్మ నైపుణ్యాల ద్వారా వారికి మార్గనిర్దేశం చేశారు.

2022 డిసెంబర్ నాటికి బక్సర్ లో గోధుమ, బియ్యం గాదె నిర్మాణాన్ని పూర్తి చేయాలని బీహార్ ను ఆదేశించిన కేంద్రం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:బుధవారం బీహార్ లోని భోజ్ పూర్, బక్సర్ జిల్లాలను సందర్శించిన సందర్భంగా, కేంద్ర ఆహార ప్రజాపంపిణీ శాఖ కార్యదర్శి శ్రీ సుధాంశు పాండే బక్సర్ లో సమర్థవంతంగా వినియోగించుకునేలా గోధుమ , ధాన్యం గాదె (సిలో) నిర్మాణాన్ని 2022 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు,జాతీయ ఆహార భద్రత చట్టం, పిఎంజికెఎవై కింద ఆహార ధాన్యాలను తీసుకుని పంపిణీ చేయడం పురోగతి పైన, రాబోయే కెఎంఎస్ 2022-23 కోసం ధాన్య సేకరణ సంసిద్ధతను ఆయన సమీక్షించారు.

పంచాయతీ కాయం నగర్, భోజ్ పూర్ జిల్లా కోయిల్వార్ బ్లాక్ లోని 45వ వార్డు, బక్సర్ జిల్లా దుమ్ రావ్ సబ్ డివిజన్ లోని బ్రహ్మపూర్ బ్లాక్ నిజాం పంచాయితీ లోని ఒక్కో పీడీఎన్ షాపును శ్రీ పాండే పరిశీలించారు. ఆయన లబ్ధిదారులతో సంభాషించారు. పిడిఎస్ షాపుల ద్వారా వారు అందుకున్న బియ్యం, గోధుమల నాణ్యత ,పరిమాణం గురించి అడిగి తెలుసుకున్నారు.

బక్సర్ జిల్లా లో ప్రజాపంపిణీ వ్యవస్థ పై బక్సర్ జిల్లా మేజిస్ట్రేట్ తో ఆయన సమీక్షించారు. గడచిన రెండు (రెండు) సంవత్సరాలలో ప్రజాపంపిణీ వ్యవస్థ, సేకరణలో రాష్ట్రం చేసిన కృషిని కేంద్ర కార్యదర్శి అభినందించారు . సాంకేతిక వ్యవస్థ నిరంతర అమలు , ఆధునీకరణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్ లైన్ స్కేల్స్ , క్యాష్ లెస్ పేమెంట్ సదుపాయం పూర్తిగా అమలు జరిగిన తరువాత ప్రజా పంపిణీ వ్యవస్థ కు సంబంధించిన దాదాపు అన్ని ఫిర్యాదులు ముగుస్తాయని ఆయన చెప్పారు.

ఈ పర్యటన లో బీహార్ ప్రభుత్వ ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖకార్యదర్శి శ్రీ వినయ కుమార్ , ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, బీహార్ రీజియన్ జనరల్ మేనేజర్ , సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్, రాష్ట్రంలోని ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ ఆహార భద్రత చట్టం, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద ఆహార ధాన్యాలను తీసుకుని పంపిణీ చేయడం గురించి బీహార్ ప్రభుత్వ ఆహార కార్యదర్శి కేంద్ర కార్యదర్శికి వివరించారు. రాష్ట్రంలో కోవిడ్ మహమ్మారి కష్టకాలంలో, ఇంటింటికీ ప్రచారం ప్రారంభించామని, అర్హులైన కుటుంబాలకు 24 లక్షల పైగా రేషన్ కార్డులు జారీ చేసినట్లు ఆయన తెలియజేశారు. కాగా , ఈ ప్రచారం ద్వారా ఇప్పటివరకు మొత్తం 37 లక్షల రేషన్ కార్డులు జారీ చేశారు. అనర్హుల కుటుంబాలను తొలగించడం, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల జారీ ప్రక్రియ రాష్ట్రంలో నిరంతరం కొనసాగుతోందని రాష్ట్ర ఆహార కార్యదర్శి తెలియజేశారు. జాతీయ ఆహార భద్రత చట్టం, ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద రాష్ట్రంలో ప్రతినెలా రికార్డు స్థాయిలో 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

మరింతగా ధాన్య సేకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో రాష్ట్రంలో గత రెండు ఖరీఫ్ సీజన్ లలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం సేకరణ జరిగిందని, కనీస మద్దతు ధర (ఎంఎస్ పి)ని 48 గంటల్లో నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేసినట్లు కేంద్ర ఆహార కార్యదర్శికి తెలియజేశారు. రాష్ట్రంలో ఆహార ధాన్యాల మొత్తం సేకరణ గొలుసు నిర్వహణ వ్యవస్థ లో పూర్తి పారదర్శకత, సమర్థతను తీసుకొచ్చామని, రాష్ట్రంలో ప్రజాపంపిణీ వ్యవస్థ కింద సేకరించిననిల్వలను సకాలంలో పంపిణీ చేస్తున్నట్లు కూడా తెలియ చేశారు.

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ రాష్ట్రంలో ఆహార ధాన్యాల నిల్వ, నిర్వహణ రంగంలో అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజంటేషన్ ఇచ్చారు గోదాముల నిర్వహణ, స్టార్ రేటింగ్ వాటి అప్ గ్రేడేషన్ గురించి సవిస్తరమైన సమాచారాన్ని అందించారు. రాష్ట్రంలో హబ్ అండ్ స్పోక్ మోడల్ కింద సిలో నిర్మాణం గురించి కూడా ఆయన తెలియజేశారు.

దాదాపు 15 లక్షల ఆదాయాన్ని, రెవిన్యూను , చదరపు అడుగుల ఖాళీ స్థలాన్ని రాబట్టిన జల వనరుల శాఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2, 2022న ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమం 2.0 ను ప్రారంభించింది.ఇది 2022 అక్టోబర్ 31 వరకు కొనసాగుతుంది, దీని కింద అన్ని మంత్రిత్వ శాఖలు/డిపార్ట్ మెంట్ లు స్వచ్ఛత, పరిశుభ్రత, సుపరిపాలన , జీవన సౌలభ్యాన్ని పెంపొందించడం, ప్రభుత్వంలో కాంప్లయన్స్ భారం , పెండింగును తగ్గించడంపై దృష్టి సారించింది. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత, స్వచ్ఛత ను సంస్థాగతంగా చేయడం, ప్రభుత్వంలో పెండింగును తగ్గించాలన్నలక్ష్యం తో ఈ ప్రత్యేక కార్యక్రమం 2.0 కు రూపకల్పన చేశారు.

"స్పెషల్ క్యాంపెయిన్ 2.0" కింద, పరిశుభ్రత, నియమనిబంధనలు, ప్రక్రియల సమీక్ష , సరళీకరణ, రికార్డ్ ల నిర్వహణ తీరు పై సమీక్ష, స్థలాన్ని ఉత్పాదకంగా ఉపయోగించడం , వనిప్రాంతం అనుభవాన్నిపెంపొందించేలా వ్యర్థ పదార్థాల తొల గింపు నకు సంబంధించిన కార్యకలాపాల ను అన్ని డిపార్ట్ మెంట్ లు , మంత్రిత్వ శాఖల్లో చేపడుతున్నారు.

25 అక్టోబర్, 2022 వరకు, ఫైళ్ల సమీక్ష పురోగతి స్థితి, పాత ఫైళ్లను తొలగించడం, రెవెన్యూ జనరేషన్ , ఖాళీ అయిన ప్రదేశం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

భారత ప్రభుత్వములోని అన్ని మంత్రిత్వ శాఖలు/విభాగాలు , వాటి అనుబంధ, సబార్డినేట్ కార్యాలయాల నుండి ఈ ప్రచార కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన ట్విట్టర్ లో "ఇటువంటిప్రయత్నాలు సృజనాత్మకంగాను,ప్రశంసనీయంగాను ఉండడమే కాకుండా మన పరిసరాలు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న మన ప్రాథమిక పౌర కర్తవ్యాన్ని మనకు గుర్తు చేస్తాయి" అని పేర్కొన్నారు.

పరిసర ప్రాంతాలు, నదులు, సరస్సులు, చెరువులను శుభ్రం చేయడానికి వివిధ విభాగాలు ఒక సమగ్రమైన , సమీకృత విధానాన్ని చేపట్టాయి.ఈ రకమైన ప్రయత్నం నీటి వనరుల చుట్టూ పరిశుభ్రతకు దోహదపడింది. తద్వారా స్వచ్ఛతా ప్రచారం బృహత్ లక్ష్యానికి ఊతం ఇస్తోంది.

ప్రత్యేక ప్రచారం 2.0 పురోగతి సామాజిక మాధ్యమాల్లో భారీ స్పందనను పొందింది, మంత్రిత్వ శాఖ/ విభాగాల ఆధ్వర్యంలో అనేక సామాజిక మాధ్యమ కార్యకలాపాలు చేపట్టారు. ప్రత్యేక ప్రచారం 2.0ని జలవనరుల శాఖ తీసుకుంది, ఈ క్రింది చర్యలు చేపట్టడం ద్వారా జలవనరుల శాఖ ప్రత్యేక ప్రచారం 2.0ని నిజమైన స్ఫూర్తితోఅమలు చేస్తోంది.

పరిశుభ్రతను ధృవీకరించడం కొరకు, డిపార్ట్ మెంట్ లో నోడల్ ఆఫీసర్ లు నామినేట్ చేయబడతారు.

క్యాంపెయిన్ యొక్క పురోగతిపై సీనియర్ అధికారులతో కార్యదర్శి సమీక్షా సమావేశాలు చేపడతారు. కార్యదర్శి కార్యాలయ ఆవరణను తనిఖీ చేసి, కొన్ని కార్యకలాపాలు చేపట్టాలని ఆదేశించారు మరియు పెండింగ్ ను తగ్గించడానికి మరియు సెక్షన్ల లోపల పరిశుభ్రతను నిర్ధారించడానికి సిబ్బందిని ప్రేరేపించారు.

దేశవ్యాప్తంగా వివిధ డిపార్ట్ మెంట్ లు మరియు ఆర్గనైజేషన్ లు చేసిన పనిని హైలైట్ చేస్తూ చిత్రాలు, వీడియోలతో సహా డేటా సోషల్ మీడియా సైట్ ల్లో అప్ లోడ్ చేయబడుతోంది.

పరిశుభ్రత కోసం, డిపార్ట్ మెంట్ లో నోడల్ ఆఫీసర్ లను నియమించింది.క్యాంపెయిన్ పురోగతిపై సీనియర్ అధికారులతో కార్యదర్శి సమీక్షా సమావేశాలు చేపట్టారు. కార్యదర్శి కార్యాలయ ఆవరణను తనిఖీ చేసి, కొన్ని కార్యకలాపాలు చేపట్టాలని ఆదేశించారు పెండింగ్ ను తగ్గించడానికి , సెక్షన్ల లోపల పరిశుభ్రతను నిర్ధారించడానికి సిబ్బందిని ప్రేరేపించారు.దేశవ్యాప్తంగా వివిధ డిపార్ట్ మెంట్ లు, ఆర్గనైజేషన్ లు చేసిన పనిని వివరిస్తూ చిత్రాలు, వీడియోలతో సహా డేటా ను సోషల్ మీడియా సైట్ లలో అప్ లోడ్ చేస్తున్నారు.

ఎస్‌డిఎన్-1 మరియు ఎస్‌డిఎన్-2 కేటగిరీలు, 2022 కింద జీనోమ్ ఎడిటెడ్ ప్లాంట్ల నియంత్రణకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపిలు) నోటిఫికేషన్ జారీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:కొత్త పరమాణు పద్ధతులు మరియు వాటి అనువర్తనాల రాకతో ఆధునిక బయోటెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. విస్తృత శ్రేణి రంగాలలో భారీ ఆర్థిక సామర్థ్యంతో కూడిన జీవ పరిశోధన మరియు ఆవిష్కరణల పరంగా ప్లాంట్ జీనోమ్ ఎడిటింగ్ అత్యంత ఆశాజనక సాంకేతికతలలో ఒకటి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ విస్తృతమైన చర్చల ద్వారా జీనోమ్ ఎడిటెడ్ ప్లాంట్‌ల భద్రత అంచనా కోసం డ్రాఫ్ట్ గైడ్‌లైన్స్‌ను అభివృద్ధి చేయడానికి ముందస్తు కసరత్తు ప్రారంభించింది.

పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ 30 మార్చి 2022న ఆఫీస్ మెమోరాండంను జారీ చేసింది. ఇది రూల్స్ 7 నుండి 11 (రెండూ కలుపుకొని) నిబంధనల నుండి బయటి ప్రవేశపెట్టిన డిఎన్ఏ లేని జీనోమ్ ఎడిటెడ్ ప్లాంట్లు ఎస్‌డిఎన్-1 మరియు ఎస్‌డిఎన్-2 వర్గాలకు మినహాయింపు కోసం ఈపిఏ, 1986 నియమాలు రూపొందించబడ్డాయి. డ్రాఫ్ట్ మార్గదర్శకాలు ఆ మేరకు సవరించబడ్డాయి. 28.04.2022న జరిగిన 231వ సమావేశంలో జెనెటిక్ మానిప్యులేషన్ (ఆర్‌సిజిఎం) సమీక్ష కమిటీతో ఆమోదించబడింది. ఆ తర్వాత జీనోమ్ మొక్కల భద్రత అంచనా కోసం 2022 17 మే 2022న మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. మార్గదర్శకాలు తగిన వర్గం ప్రయోగాలకు నియంత్రణ అవసరాన్ని నిర్ణయిస్తాయి మరియు పరిశోధన, అభివృద్ధి సందర్భంలో డేటా అవసరంపై నియంత్రణ ఫ్రేమ్‌వర్క్ మరియు శాస్త్రీయ మార్గదర్శకత్వాన్ని అందిస్తాయి.

ఇన్‌స్టిట్యూషనల్ బయోసేఫ్టీ కమిటీల (ఐబిఎస్‌సిలు) ద్వారా బయోసేఫ్టీ రెగ్యులేషన్‌ని అందించడం కోసం ఎస్ఓపిలు మరియు చెక్‌లిస్ట్‌ల పట్ల అందరు వాటాదారులకు స్పష్టత తీసుకురావడానికి రూపొందించబడ్డాయి. ఆర్‌సిజిఎం సిఫార్సుల ఆధారంగా ఎస్‌డిఎన్-1 మరియు ఎస్‌డిఎన్-2 కేటగిరీలు, 2022 కింద జీనోమ్ ఎడిటెడ్ ప్లాంట్‌ల నియంత్రణ కోసం "ప్రామాణిక ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్ఓపిలు)", 04 అక్టోబర్ 2022న తెలియజేయబడింది. పరిశోధనలో పాల్గొన్న అన్ని సంస్థలకు ఇవి వర్తిస్తాయి. నోటిఫికేషన్ తేదీ నుండి ఎస్‌డిఎన్-1 మరియు ఎస్‌డిఎన్-2 కేటగిరీల క్రింద జీనోమ్ ఎడిటెడ్ మొక్కల అభివృద్ధి మరియు నిర్వహణకు ఎస్ఓపిలు రెగ్యులేటరీ రోడ్ మ్యాప్, పరిశోధన మరియు అభివృద్ధి కోసం అవసరాలను అందిస్తాయి. ఎస్‌డిఎన్-1 మరియు ఎస్‌డిఎన్-2 కేటగిరీల క్రింద జీనోమ్ ఎడిటెడ్ ప్లాంట్(ల) మినహాయింపు కోసం డ్రెషోల్డ్‌ను అందిస్తాయి.

వ్యవసాయ రంగంలో జీనోమ్ ఎడిటింగ్ పరిశోధన మరియు అప్లికేషన్‌లలో భారీ వృద్ధి మరియు పురోగతిని పరిగణనలోకి తీసుకుంటే ఈ మార్గదర్శకాలు మరియు ఎస్ఓపిలు దేశానికి చాలా విలువైన వనరుల పత్రాలుగా ఉంటాయి. మొక్కల రకాల అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఈ మార్గదర్శకాలు మరియు ఎస్ఓపిలు ఉపయోగపడతాయి. మెరుగైన లక్షణాలతో కూడిన కొత్త మొక్కల రకాలు రైతు ఆదాయాన్ని పెంచేందుకు దోహదం చేస్తాయి. మొత్తంమీద ఈ రెగ్యులేటరీ స్ట్రీమ్‌లైనింగ్ ఉత్పత్తి అభివృద్ధి మరియు వాణిజ్యీకరణలో పరివర్తనాత్మక మార్పును తీసుకువస్తుంది. తద్వారా భారత ప్రభుత్వ ఆత్మ నిర్భర్ భారత్ ఎజెండాకు దోహదం చేస్తుంది. జీనోమ్ ఎడిటెడ్ ప్లాంట్స్ ఆధారిత సాంకేతికత మరియు దాని అప్లికేషన్‌లలో అభివృద్ధి చెందుతున్న ప్రపంచ శక్తిగా భారతదేశానికి ఇది మార్గం సుగమం చేసింది.

సిక్కిం ఉత్తర సరిహద్దులలో భద్రతా పరిస్థితిని సమీక్షించి, దళాలతో కలిసి దీపావళి జరుపుకున్న ఆర్మీ చీఫ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (సైన్యాధ్యక్షుడు) జనరల్ మనోజ్ పాండే 23 ఉ 24 అక్టోబర్ 2022న ఉత్తర్ బెంగాల్, సిక్కిం సరిహద్దు ప్రాంతాలలోని సైనిక స్థావరాలను సందర్శించారు. అన్ని ర్యాంకులకు చెందిన సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలు తెలిపడమే కాక సిక్కిం ఉత్తర సరిహద్దులలో భద్రతా పరిస్థితిని సమీక్షించారు. అత్యధిక స్థాయి కార్యాచరణ సామర్థ్యాన్ని, స్థైర్యాన్ని కొనసాగిస్తున్నందుకు ఆర్మీ చీఫ్ సైనిక దళాలను అభినందించారు.

సరిహద్దు ప్రాంతాల వెంట మౌలిక సదుపాయాల అభివృద్ధి గమనం పట్ల ఆర్మీ చీఫ్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఈస్టర్న్ కమాండ్ కు చెందిన సైనిక కమాండర్ లెఫ్టనెంట్ జనరల్ ఆర్ పి కలితా, జిఒసి త్రిశక్తి కార్ప్స్ లెఫ్టనెంట్ జనరల్ తరుణ కుమార్ ఐచ్ ఉన్నారు. ఆయన సుక్నా సైనిక స్థావరానికి 23 అక్టోబర్ 2022న వచ్చినప్పుడు దీపావళి సందర్భంగా భారతీయ సాంస్కృతిక వారసత్వం, భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఒక కార్యక్రమం గురించి దళాలతో సిఒఎఎస్ ముచ్చటించారు. అంకిత భావంతో పని చేస్తున్న దళాలను కొనియాడుతూ, దీపావళి సందర్భంగా అన్ని ర్యాంకులకు చెందిన సిబ్బందికి, వారి కుటుంబాలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. మౌంట్ జోన్సాంగ్, మౌంట్ డోమెఖాంగ్ లను అధిరోహించిన పర్వతారోహణ బృందాన్ని, ఇటీవల మోవ్ లో జరిగిన స్కిల్ ఎట్ ఆర్మ్డ్ పోటీలో మొదటి స్థానంలో నిలిచిన త్రిశక్తి కార్ప్స్ షూటింగ్ బృందాన్ని కూడా సిఒఎఎస్ అభినందించారు.

అక్టోబర్ 24వ తేదీన సైనిక కమాండర్, జిఒసితో కలిసి ఉత్తర, తూర్పు సిక్కింలోని ముఖ్య ప్రాంతాలను సిఒఎఎస్ సందర్శించారు. సిక్కిం సెక్టార్ లోని ఉత్తర సరిహద్దుల వెంట మోహరించిన ఫీల్డ్ ఫార్మేషన్స్ కార్యాచరణ పరిస్థితి, సంసిద్ధతను సమీక్షించిన సిఒఎఎస్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, అన్ని రకాల సవాళ్ళను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండటాన్ని కొనసాగించాలని దళాలకు ఉద్బోధించారు.

డబ్ల్యూహెచ్ఓ అంతర్జాతీయ టీబీ నివేదిక 2022

న్యూఢిల్లీ, అక్టోబర్ 29: అక్టోబర్ 27, 2022న డబ్ల్యూహెచ్ఓ అంతర్జాతీయ టీబీ నివేదిక 2022ని విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా టీబీ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు వ్యాధి భారంపై కొవిడ్-19 మహమ్మారి ప్రభావాన్ని నివేదిక పేర్కొంది.

అక్టోబర్ 27, 2022న విడుదల చేసిన డబ్ల్యూహెచ్ఓ గ్లోబల్ టీబీ నివేదిక 2022ను ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిశీలించింది. కాలక్రమేణా ఇతర దేశాలతో పోలిస్తే ప్రధాన కొలమానాలపై భారతదేశం చాలా మెరుగైన పనితీరు కనబరిచిందని అందులో స్పష్టమయింది. 2021 సంవత్సరానికి భారతదేశ టీబీ రేటు 100,000 జనాభాకు 210. 2015 ఆధార సంవత్సరంతో పోలిస్తే (భారతదేశంలో ప్రతి లక్ష జనాభాకు 256) 18% క్షీణత ఉంది. ఇది ప్రపంచ సగటు 11% కంటే 7 శాతం పాయింట్లు మెరుగ్గా ఉంది. ఈ గణాంకాలు భారతదేశాన్ని 36వ స్థానంలో ఉంచాయి (అతి ఎక్కువ నుండి తక్కువ).

ప్రపంచవ్యాప్తంగా టీబీ కార్యక్రమాలను కొవిడ్-19 మహమ్మారి ప్రభావితం చేసినప్పటికీ 2020 మరియు 2021లో కీలకమైన కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా ఆ అంతరాయాలను భారతదేశం విజయవంతంగా అధిగమించగలిగింది. తద్వారా ఇది జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమానికి 21.4 లక్షల టీబీ కేసులను తెలియజేయడానికి దారితీసింది. ఇది 2020 కంటే 18% ఎక్కువ. అన్ని కేసులు ప్రభుత్వానికి నివేదించబడుతున్నాయని నిర్ధారించుకోవడానికి తప్పనిసరి నోటిఫికేషన్ విధానం వంటి చర్యలు అమలు చేయడం ఈ విజయానికి కారణమని చెప్పవచ్చు. అలాగే రోగులను పరీక్షించడానికి మరియు ఏ ఇంటిని తప్పిపోకుండా చూసుకోవడానికి డోర్-టు-డోర్ యాక్టివ్ కేస్ ఫైండింగ్ డ్రైవ్‌లను తీవ్రతరం చేయడం ప్రోగ్రామ్‌కు మూలస్తంభం. 2021లో 22 కోట్ల మందికి పైగా ప్రజలకు టీబీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. సమాజంలో వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి మరిన్ని కేసులను కనుగొనడం మరియు గుర్తించడం ఈ కార్యక్రమ లక్ష్యం. గుర్తింపు ప్రయత్నాలను బలోపేతం చేయడం భారతదేశం రోగనిర్ధారణ సామర్థ్యాన్ని కూడా పెంచుకుంది. దేశీయంగా అభివృద్ధి చెందిన మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్ నేడు దేశంలోని ప్రతి భాగానికి రోగనిర్ధారణ పరిధిని విస్తరించడంలో సహాయపడింది. దేశవ్యాప్తంగా 4,760 పైగా మాలిక్యులర్ డయాగ్నస్టిక్ మెషీన్‌లను భారతదేశం కలిగి ఉంది. ఇది దేశంలోని ప్రతి జిల్లాకు చేరుకుంది.

ఈ నేపథ్యంలో గ్లోబల్ రిపోర్ట్ ప్రచురణకు ముందు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డబ్ల్యూహెచ్ఓని సంప్రదించింది. సంఘటనలు మరియు మరణాల రేటును క్రమపద్ధతిలో మరింత ఖచ్చితమైన అంచనాకు రావడానికి మంత్రిత్వ శాఖ ఇప్పటికే దేశీయ అధ్యయనాలను ప్రారంభించింది. అధ్యయనాలు ముగిసిన తర్వాత భారతదేశం యొక్క డేటా2023 ప్రారంభంలో అందించబడుతుంది. డబ్ల్యూహెచ్ఓ కూడా దీనిపై ఆరోగ్య మంత్రిత్వ శాఖ వైఖరిని గుర్తించింది మరియు తన నివేదికలో "2000-2021లో భారతదేశంలో టీబీ రేటు మరియు మరణాల అంచనాలు భారతదేశ ఆరోగ్య ఉ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో మధ్యంతర నివేదికలు లోబడి ఉంటాయని" పేర్కొంది.

కేంద్ర టీబీ విభాగం (సిటిడి) ప్రారంభించిన ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధ్యయన ఫలితాలు సుమారు ఆరు నెలల వ్యవధిలో అందుబాటులో ఉంటాయి. డబ్ల్యూహెచ్ఓతో మరింత భాగస్వామ్యం చేయబడతాయి. ఈ చర్యలు దేశంలో నిజమైన టీబీ భారాన్ని అంచనా వేయడానికి భారతదేశం తన స్వంత జాతీయ సర్వేను నిర్వహించడంతో అనుగుణంగా ఉన్నాయి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సర్వే. 2021లో "భారతదేశంలో గణనీయమైన పునరుద్ధరణ" సాధించిన సంవత్సరంలో ఇటువంటి సర్వేను పూర్తి చేసిన ఏకైక దేశం భారతదేశం అని డబ్ల్యూహెచ్ఓ నివేదిక పేర్కొంది.

టీబీ వ్యాధి అభివృద్ధికి దోహదపడే అంశంగా పోషకాహారం మరియు పోషకాహారం యొక్క కీలక పాత్రను కూడా డబ్ల్యూహెచ్ఓ నివేదిక పేర్కొంది. ఈ విషయంలో టీబీ ప్రోగ్రాం యొక్క పోషకాహార మద్దతు పథకం - నిక్షయ్ పోషణ్ యోజన- బాధితులకు కీలకమైనదిగా నిరూపించబడింది. 2020 మరియు 2021లో భారతదేశం ప్రత్యక్ష ప్రయోజన బదిలీ కార్యక్రమం ద్వారా టీబీ రోగులకు 89 మిలియన్ డాలర్ల (ఐఎన్ఆర్ 670 కోట్లు) నగదు బదిలీ చేసింది. అంతేకాకుండా, సెప్టెంబరు 2022లో గౌరవనీయులైన రాష్ట్రపతి..వ్యక్తులు మరియు సంస్థల సహకారం ద్వారా టీబీ చికిత్సలో ఉన్న వారికి అదనపు పోషకాహార సహాయాన్ని అందించడానికి

ముంబై బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయిన భారత జాతీయ రహదారుల నిర్వాహణ సంస్థ ఇన్విట్ నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:ముంబై బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయిన భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ(ఐఔఐఎ) ఇన్విట్ నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు

ఈ సందర్భంగా ఈరోజు ఉదయం 9.15 గంటలకు ముంబైలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ లో ఏర్పాటైన కార్యక్రమంలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ బెల్ మోగించారు. బెల్ మోగడంతో భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ ఇన్విట్ నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల జాబితా లాంఛన ప్రాయంగా ప్రారంభమయింది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి, భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ చైర్మన్ శ్రీమతి అల్కా ఉపాధ్యాయ, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థపై నమ్మకం, విశ్వాసం ఉంచి అద్భుతమైన ప్రతిస్పందన చూపించిన సంస్థాగత మరియు రిటైల్ పెట్టుబడిదారులకు శ్రీ గడ్కరీ కృతజ&జయట తెలిపారు.

బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఇన్విట్ ఎన్‌సిడిలు లిస్ట్ అవడం చరిత్రాత్మకమని శ్రీ గడ్కరీ అన్నారు. ఇన్‌ఫ్రా ఫండింగ్‌లో ప్రజల భాగస్వామ్యానికి (జన-భాగిదారి) ఈ చర్య దోహదపడుతుందని అన్నారు. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం 25% ఎన్‌సిడిలను రిజర్వ్ చేశామని ఆయన వివరించారు. రౌండ్ 2 ప్రారంభమైన కేవలం 7 గంటల్లో ఇన్విట్ దాదాపు 7 రెట్లు ఓవర్‌సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఇన్విట్ అత్యధిక విశ్వసనీయతతో సంవత్సరానికి 8.05% ప్రభావవంతమైన రాబడి అందిస్తుందని శ్రీ గడ్కరీ పేర్కొన్నారు. రిటైల్ ఇన్వెస్టర్లకు (రిటైర్డ్ సిటిజన్లు, జీతాలు తీసుకునే వ్యక్తి, చిన్న మరియు మధ్యతరహా వ్యాపార యజమానులు) జాతి నిర్మాణంలో పాల్గొనే అవకాశం భారత జాతీయ రహదారుల నిర్వాహణ సంస్థ ఇన్విట్ నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లు అందిస్తాయని అన్నారు. కనీస పెట్టుబడి స్లాబ్ కేవలం 10,000 రూపాయలు వరకు మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు.

రహదారుల మౌలిక సదుపాయాల కల్పనకు అమలు చేస్తున్న ప్రాజెక్టుల్లో పెట్టే పెట్టుబడిపై అంతర్గత రాబడి రేటు ఎక్కువగా ఉంటుందని శ్రీ గడ్కరీ వివరించారు. 26 గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలు మరియు అనేక ఇతర ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని, ఇవి మరిన్ని పెట్టుబడి అవకాశాలను అందిస్తాయని ఆయన అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికతను సాకారం చేసేందుకు మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసేందుకు అమలు చేస్తున్న ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టి తమ సహకారం అందించాలని ఆయన పెట్టుబడిదారులను కోరారు. ఆర్థికంగా లాభదాయకంగా ఉండే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు మంచి రాబడిని ఇస్తాయని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆశిస్తున్న ఆత్మనిర్భర భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడానికి బాండ్లు ఒక గొప్ప అవకాశం అందిస్తాయని శ్రీ గడ్కరీ అన్నారు . మౌలిక సదుపాయాలపై ముఖ్యంగా రహదారులపై పెట్టే భారీ పెట్టుబడులు దేశ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. తదుపరి రౌండ్లలో ఎక్కువ మంది రిటైల్ పెట్టుబడిదారులు పాల్గొని క్రమంగా సంస్థాగత పెట్టుబడిదారులను అధిగమిస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు

గుంటూరు నార్త్ ప్యారిస్ చర్చి వద్ద ఉద్రిక్తత..

అమరావతి: అక్టోబర్ 30:చర్చి వివాదం రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఆదివారం ఉదయం గుంటూరులోని నార్త్ ప్యారిస్ చర్చి వద్ద శ్యామ్ సంపత్, పరదేశి బాబు.. ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణకు చోటుచేసుకుంది. పరస్పర ఇరువర్గాలు కుర్చీలు విసురుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. చర్చి వద్ద ఉద్రిక్తత నెలకొనడంతో.. పోలీసులు మోహరించి పరిస్థితిని సర్దుమనిచే ప్రయత్నం చేశారు.

స్వీట్ షాపులో అగ్ని ప్రమాదం.. తప్పిన పెను ప్రమాదం..

అమరావతి: అక్టోబర్ 30:అనకాపల్లి జిల్లా యలమంచిలిలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఓ స్వీట్ షాపులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

"ఒకే దేశం-ఒకే యూనిఫాం'తో చట్టాల అమలు వ్యవస్థకు సార్వత్రిక గుర్తింపు"

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ అన్ని రాష్ట్రాల హోంశాఖ మంత్రుల మేధోమథన శిబిరంలో వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ- వందుగల వేళ శాంతియుత వాతావరణం దిశగా శాంతిభద్రతల సిబ్బంది ఏర్పాట్లను అభినందించారు. సహకారాత్మక సమాఖ్య తత్వానికి ఈ మేధోమథన శిబిరమే ఒక ఉదాహరణ అని ప్రధానమంత్రి అన్నారు. రాజ్యాంగం ప్రకారం శాంతిభద్రతల అంశం రాష్ట్రాల పరిధిలోనిదే అయినప్పటికీ అవి దేశ సమైక్యత, సమగ్రతలతో సమానంగా ముడిపడి ఉన్న అంశమని పేర్కొన్నారు. "ప్రతి రాష్ట్రం ఒకదాని నుంచి మరొకటి నేర్చుకోవాలి.. పరస్పరం స్ఫూర్తి పొందుతూ.. దేశాభ్యున్నతికి కృషి చేయాలి. రాజ్యాంగ స్ఫూర్తికి ఇదే నిదర్శనం.. అదే సమయంలో దేశప్రజల పట్ల మన కర్తవ్యం కూడా" అని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత అమృతకాలం గురించి ప్రస్తావిస్తూ- ఈ సమయంలో 'పంచప్రాణ్' సూత్రాన్ని ముందుకు నడిపించే అమృత తరం ఆవిర్భవిస్తుందని ప్రధాని అన్నారు. "సుపరిపాలనకు 'పంచ ప్రాణ్' సూత్రం చోదకశక్తి కావాలి" అని ఆయన స్పష్టం చేశారు.

దేశం ఎప్పుడైతే బలోపేతం అవుతుందో అప్పుడు అందులో భాగమైన ప్రతి పౌరుడు, ప్రతి కుటుంబం శక్తిని పుంజుకోవడం తథ్యమని ప్రధానమంత్రి అన్నారు. "ప్రతి రాష్ట్రంలోనూ వరుసలో చివరి వ్యక్తికీ ప్రయోజనాలను అందించే సుపరిపాలన ఇదే. శాంతిభద్రతల వ్యవస్థకు, రాష్ట్రాల అభివృద్ధికి మధ్యగల అవినాభావ సంబంధాన్ని ఆయన నొక్కిచెప్పారు. "విశ్వసనీయంగా ఉండటం శాంతిభద్రతల వ్యవస్థకు అత్యంత ముఖ్యం. ప్రజల్లో దానిపై విశ్వాసం, అవగాహన ఎంతో కీలకమైనవి" అని స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో 'ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్'లకు ప్రజల్లో గుర్తింపు పెరుగుతుండటాన్ని ఆయన ప్రస్తావించారు. అదేవిధంగా నేరం ప్రదేశానికి పోలీసులు చేరుకోవడాన్ని ప్రభుత్వమే తక్షణం తమవద్దకు వచ్చినట్లుగా ప్రజలు పరిగణిస్తారని గుర్తుచేశారు. కరోనా కాలంలో పోలీసుల సేవలతో ప్రజల్లో వారి ప్రతిష్ట పెరిగిందని ప్రధానమంత్రి అన్నారు. వారిలో నిబద్ధత, విషయ పరిజ్ఞానాలకు లోటులేదని, పోలీసులపై ప్రజల్లో అవగాహన మరింత బలోపేతం కావాలని ఆయన ఉద్ఘాటించారు. ఈ మేరకు వారికి మార్గనిర్దేశం చేయడం మన నిరంతర ప్రక్రియగా ఉండాలని స్పష్టం చేశారు.

నేరాలు ఇప్పుడు స్థానికతకు పరిమితం కావని, అంతర్రాష్ట్ర-అంతర్జాతీయ స్థాయి నేర సంఘటనలో పెరుగుతున్నాయని ప్రధాని గుర్తుచేశారు. అందుకే కేంద్ర-రాష్ట్ర వ్యవస్థల మధ్య పరస్పర సహకారం కీలకం అవుతున్నదని చెప్పారు. సైబర్ నేరమైనా, డ్రోన్ సాంకేతికతతో ఆయుధాలు లేదా మాదకద్రవ్యాల స్మగ్లింగ్ వంటి నేరమైనా ఆయా ముప్పుల పరిష్కారం దిశగా ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతల కోసం కృషిచేస్తూనే ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. """అత్యాధునిక సాంకేతికతతో శాంతిభద్రతల వ్యవస్థ మెరుగుపడగలదు" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో 5జి, దాని ప్రయోజనాలతోపాటు మరింత అప్రమత్తత అవసరాన్ని కూడా ముందుకు తెస్తుందన్నారు. ఈ సాంకేతికత భద్రతపై సామాన్యులలో విశ్వాసం నింపుతుంది కాబట్టి బడ్జెట్ పరిమితులకు అతీతంగా దీని అవసరంపై ఎక్కువగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రులు, హోం మంత్రులకు ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ 'పోలీస్ టెక్నాలజీ మిషన్' గురించి ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ- వివిధ రాష్ట్రాల్లోని విభిన్న సాంకేతికతలు పరస్పరం వ్యవహరించలేవు కాబట్టి ఉమ్మడి వేదిక ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "మనకు అఖిలభారత దృక్పథం ఉండటంతోపాటు మనం అనుసరించే మంచి విధానాలు పరస్పర నిర్వహణకు వీలుగా ఉండాలి. వాటి మధ్య సార్వత్రిక సంధానం కూడా అవసరం" అన్నారు. 'రాష్ట్రాల పోలీసు వ్యవస్థలు న్యాయ-వైద్య శాస్త్రం (ఫోరెన్సిక్ సైన్స్)లో సామర్థ్యాలను పెంచుకోవాలని, ఈ దిశగా గాంధీనగర్‌లోని జాతీయ న్యాయ-వైద్యశాస్త్ర విశ్వవిద్యాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దేశంలో సంస్కరణలను ప్రధానమంత్రి ప్రస్తావిస్తూ- శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు దోహదపడే శాంతిభద్రతల వ్యవస్థ పటిష్టానికి కొన్నేళ్లుగా అనేక సంస్కరణలు తెచ్చినట్లు గుర్తుచేశారు. "శాంతిభద్రతల నిర్వహణ వారానికి ఏడు రోజులూ.. 24 గంటలూ నిర్విరామంగా నిర్వర్తించాల్సిన బాధ్యత" అని ఆయన అన్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియలలో సరికొత్త ఆవిష్కరణలు, పరిజ్ఞానాల మెరుగుదల దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కంపెనీల చట్టంలోని అనేక అంశాలను నేరరహితం చేయడం ఇందులో ఒక ముందడుగని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రాలు కూడా కాలం చెల్లిన చట్టాలు, నిబంధనలను విశ్లేషించి అనవసరమైన వాటిని తొలగించాలని కోరారు.

అవినీతి, ఉగ్రవాదం, హవాలా నేరాలతో పటిష్టంగా వ్యవహరించగల సంకల్పం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టాల్లో స్పష్టంగా ఉందని ప్రధాని అన్నారు. ముఖ్యంగా "ఉగ్రవాదంపై నిర్ణయాత్మక పోరులో యుఎపిఎ' వంటి చట్టాలు వ్యవస్థకు మరింత బలాన్నిచ్చాయి" అని ఈ సందర్భంగా ఆయన ఉదాహరించారు.

దేశం లో రాష్ట్రాల పోలీసు బలగాలన్నిటికి ఒకే విధమైన యూనిఫార్మ్ ఉండే విషయాన్ని గురించి ఆలోచన చేయవలసింది గా సభికుల కు ప్రధాన మంత్రి సూచన చేశారు. ఇది స్థాయి పరం గా నాణ్యమైనటువంటి ఉత్పాదనల కు పూచీపడడం ఒక్కటే కాకుండా చట్టం అమలు యంత్రాంగానికి ఒక ఉమ్మడి గుర్తింపు ను ఇవ్వగలుగుతుందని, పౌరులు దేశం లో ఏ మూలన అయినా పోలీసు సిబ్బంది ని ఇట్టే గుర్తుపట్టగలుగుతారని ఆయన అన్నారు. రాష్ట్రాలు వాటి సంఖ్య ను గాని, లేదా అధికార చిహ్నాన్ని గాని ఎంచుకోవచ్చు. "ఒక దేశం, ఒకే పోలీస్ యూనిఫార్మ్, ఈ అంశాన్ని మీ పరిశీలన కు నేను నివేదిస్తున్నాను అంతే" అని ఆయన అన్నారు. అదే విధం గా, పర్యటన రంగ సంబంధి పోలీసింగ్ కు ప్రత్యేక సామర్థ్యాలను అభివృద్ధిపరచుకోవడాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది అని ఆయన నొక్కిచెప్పారు. ఏదైనా స్థానం యొక్క పేరుప్రతిష్ఠలకు అత్యంత ప్రధానమైనటువంటి మరియు త్వరిత గతి న ప్రభావాన్ని చూపగల ప్రతినిధులు యాత్రికులు అని ఆయన అన్నారు.

సూక్ష్మగ్రాహ్యత యొక్క ప్రాముఖ్యాన్ని గురించి, అలాగే సొంత శైలి ని అలవరచుకోవలసిన అవసరాన్ని గురించి కూడా ప్రధాన మంత్రి స్పష్టంచేశారు. మహమ్మారి కాలం లో ప్రజల కు, ప్రత్యేకించి వయస్సు పైబడిన పౌరుల కు సాయపడడం కోసం పోలీసులు చేసిన కాల్స్ ను గురించి ఆయన ఉదాహరణల ను ఇచ్చారు. మానవుల తెలివితేటల తో పాటే సాంకేతిక విజ్ఞాన సంబంధి వివేకాన్ని కూడాను పటిష్టపరచుకోవాలని, సాంకేతిక విజ్ఞాన సంబంధి వివేకాన్ని అలక్ష్యం చేయజాలమన్నారు. భారతదేశం హోదా పెరుగుతూ ఉన్న తరుణం లో కొత్తగా తలెత్తే సవాళ్ల విషయం లో జాగరూకం గా ఉండవలసిన అవసరం ఉంది అని కూడా ప్రధాన మంత్రి అన్నారు.

సామాజిక మాధ్యమాల తాలూకు అవకాశాల ను గురించి ప్రధాన మంత్రి చెబుతూ, వాటి కి సమాచార సంబంధి వనరు గా మాత్రమే గిరి ని గీయకూడదు అన్నారు. ఒకే ఒక్క నకిలీ వార్త కు అయినా సరే, జాతీయ స్థాయి ఆందోళన కు దారి తీసే సామర్థ్యం ఉంటుంది అని ఆయన అన్నారు. గతం లో ఉద్యోగ రిజర్వేషన్ లను గురించిన బూటకపు వార్త కారణం గా భారతదేశం నష్టాల ను ఎదుర్కోవలసి రావడం శోచనీయం అని ఆయన అన్నారు. సమాచారం తాలూకు ఏదైనా అంశాన్ని ప్రజల కు చేరవేసే కన్నా ముందుగా దానిని విశ్లేషించుకొని, సరిచూసుకోవలసిన అవసరం ఉంది అని ఆయన నొక్కిచెప్పారు. "ఫేక్ న్యూజ్ ను వ్యాప్తి చేయడాన్ని నిరోధించగలిగిన సాంకేతిక విజ్ఞాన సంబంధి పురోగతి ని మనం ఆవిష్కరించాలి" అని ఆయన అన్నారు. దేశం లో పౌర రక్షణ పెరగవలసిన అవసరాన్ని ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, విద్యార్థినీవిద్యార్థులు దీనిని గురించి ఎ్ర్చ్ యిర్ంపెంపొందింపచేసుకొనేటట్లు గా అగ్నిమాపకదళం వారు మరియు పోలీసులు పాఠశాలల లోను, కళాశాలల లోను అభ్యాసాల ను నిర్వహించాలి అని ఆయన కోరారు.

ఉగ్రవాదం యొక్క క్షేత్ర స్థాయి నెట్ వర్క్ ను రూపు మాపవలసిన అవసరం ఎంతయినా ఉంది అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటిస్తూ, ప్రతి ఒక్క ప్రభుత్వం తన సామర్థ్యం మరియు అవగాహన ల మేరకు వాటి వంతు ప్రయాసల ను చేయడానికి కృషి చేస్తోందన్నారు. అంతా ఒక్కటై స్థితి ని సంబాళించడం తక్షణ కర్తవ్యం అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. "నక్సలిజమ్ తాలూకు ప్రతి ఒక్క రూపం, అది తుపాకులతో కావచ్చు లేదా కలాలతో కూడినది కావచ్చు.. వాటిని దేశ యువత ను తప్పుదారి పట్టించకుండా నివారించడానికి గాను పెకలించవలసి ఉంది" అని కూడా ఆయన అన్నారు. భావి తరాల మస్తిష్కాల ను క్రమ మార్గం నుండి తప్పించడం కోసం ఆ తరహా శక్తులు వాటి మేధోపరమైన పరిధి ని విస్తరింపచేసుకొంటున్నాయి అని ప్రధాన మంత్రి ముందుజాగ్రత్త చెప్పారు. దేశ ప్రజల యొక్క ఐక్యత మరియు అఖండత ల కోసం మరియు సర్ దార్ పటేల్ గారి స్ఫూర్తి తోను మనం ఆ కోవ కు చెందిన ఏ శక్తులను మన దేశం లో వృద్ధి చెందనీయకూడదు. అటువంటి శక్తులు అంతర్జాతీయం గా గణనీయ సాయాన్ని పొందుతుంటాయి అని కూడా ఆయన అన్నారు.

గడచిన ఎనిమిది సంవత్సరాల లో, దేశం లో నక్సల్ ప్రభావిత జిల్లాల సంఖ్య చెప్పుకోదగిన స్థాయి కి దిగివచ్చింది అని ప్రధాన మంత్రి స్పష్టంచేశారు. "అది జమ్ము కశ్మీర్ కావచ్చు లేదా ఈశాన్య ప్రాంతాలు కావచ్చు, ప్రస్తుతం మనం మౌలిక సదుపాయాల కల్పన సహా అన్ని రంగాల లో శర వేగంగా అభివృద్ధి ని సాధించడం పైన శ్రద్ధ తీసుకోవలసి ఉంది.'' అని ఆయన అన్నారు. పట్టణాల కు ప్రవాసం పోయే వారిని తిరిగి వారి స్వస్థలాల కు తీసుకు రావడాన్ని ప్రోత్సహించడం కోసం కేంద్ర ప్రభుత్వం సరిహద్దు ప్రాంతాలు మరియు కోస్తా తీర ప్రాంతాల ను అభివృద్ధి పరచడం అనే అంశం పై మిశన్ మోడ్ లో పాటుపడుతోందని ప్రధాన మంత్రి తెలిపారు. అది ఆయా ప్రాంతాల లో ఆయుధాలు మరియు మాదక పదార్థాల దొంగరవాణా ను అడ్డుకోవడం లో ప్రభావాన్ని చూపగలుగుతుంది అని కూడా ఆయన అన్నారు. ఈ ప్రణాళికల ను అమలుపరచడం లో సరిహద్దు రాష్ట్రాలు మరియు కోస్తా తీర ప్రాంత రాష్ట్రాల నుండి అధిక సహకారం అవసరం అని ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో, కొన్నేళ్లు గా డిజిపి సమావేశాల లో ఆవిష్కారమైన సూచనల ను గురించి గంభీరంగా అధ్యయనం చేయాలని కోరారు. నూతన స్కేపేజ్ పాలిసి పరంగా పోలీసు దళం వాటి వాహనాల ను మదింపు చేసుకోవాలని కూడా ఆయన అన్నారు. "పోలీసు వాహనాలు వారి కార్యకుశలత కు సంబంధించినవి కాబట్టి అవి ఎన్నటికీ పాతబడిపోకూడదు" అని ఆయన అన్నారు.

మనం గనక ఒక జాతీయ దృష్టికోణం తో ముందుకు సాగామంటే, ప్రతి ఒక్క సవాలు కూడాను మన ముందు చిన్నబోతుంది. "ఈ చింతన్ శిబిరం లో, ఒక మార్గసూచీ తో పాటు గా మెరుగైన సూచన లు వెల్లడి అవుతాయి. మీకు అంతా మంచే జరగాలి అని నేను కోరుకుంటున్నాను" అంటూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

పూర్వరంగం

ఈ చింతన్ శిబిరాన్ని 2022 అక్టోబర్ 27వ, 28వ తేదీల లో హరియాణా లోని సూరజ్ కుండ్ లో నిర్వహించడం జరుగుతోంది. ఈ చింతన్ శిబిరం లో వివిధ రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులు మరియు పోలీసు డైరెక్టర్ జనరల్స్ (డిజిపి లు) మరియు కేంద్ర సాయుధ పోలీసు దళాలు (సిఎపిఎఫ్ లు) మరియు కేంద్ర పోలీసు సంస్థ (సిపిఒ) ల డైరెక్టర్ జనరల్స్ కూడా పాల్గొంటారు.

ఈ హోం మంత్రుల చింతన్ శిబిరం అనేది స్వాతంత్ర్య దినం సందర్భం లో ప్రధాన మంత్రి ప్రకటించిన పంచ్ ప్రణ్ కు అనుగుణం గా అంతర్గత భద్రత కు సంబంధించిన అంశాల పై విధాన రూపకల్పన పై జాతీయ దృక్పథాన్ని అందించడానికి జరుగుతున్న ఒక ప్రయాస గా ఉంది. సహకారాత్మక సమాఖ్య భావన కు తగినట్లుగా ఈ శిబిరం కేంద్రం, రాష్ట్రాల స్థాయి లో వివిధ స్టేక్ హోల్డర్స్ మధ్య ప్రణాళిక, ఇంకా సమన్వయం లో అధిక అవగాహన కు బాట ను పరచనుంది.

పోలీసు బలగాల ఆధునికీకరణ, సైబర్ అపరాధాల ను అరికట్టడం, అపరాధిక న్యాయ వ్యవస్థ లో పెరుగుతున్న ఐటి ఉపయోగం, భూ సరిహద్దు నిర్వహణ. తీరప్రాంతాల భద్రత, మహిళల భద్రత, మాదక పదార్థాల అమ్మకం, రవాణా లేదా చట్టవ్యతిరేకమైన మాదకద్రవ్యాల దిగుమతి తదితర అంశాల పై ఈ శిబిరం లో చర్చించడం జరుగుతుంది,

గుజరాత్ రోజ్ గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:వేరు వేరు గ్రేడ్ లలో విభిన్నమైన పదవుల కోసం నియామక పత్రాల ను అందుకొన్న యువ అభ్యర్థుల కు ప్రధాన మంత్రి అభినందనల ను తెలియజేశారు. మంగళప్రదం అయినటువంటి ధన్ తేరస్ దినాన రోజ్ గార్ మేళా ను జాతీయ స్థాయి లో తాను ఆరంభించి డెబ్బై అయిదు వేల మంది అభ్యర్థుల కు నియామక పత్రాల ను పంపిణీ చేసిన సంగతి ని ప్రధాన మంత్రి గుర్తు చేసుకొన్నారు. ఇదే తరహా రోజ్ గార్ మేళాల ను వేరు వేరు రాష్ట్రాల లో మరియు కేంద్ర పాలిత ప్రాంతాల లో నిర్వహించడం జరుగుతుంది అని ధన్ తేరస్ నాడు ప్రధాన మంత్రి చెప్పారు. గుజరాత్ శీఘ్రం గా ముందుకు కదలింది; మరి 5000 మంది అభ్యర్థులు గుజరాత్ పంచాయత్ సర్వీస్ బోర్డు నుండి నియామక పత్రాల ను ఈ రోజు న అందుకొంటున్నారు. ఇంకొక 8000 మంది అభ్యర్థులు వారి యొక్క నియామక పత్రాల ను గుజరాత్ సబ్ ఇన్స్ పెక్టర్ రిక్రూట్ మెంట్ బోర్డు నుండి మరియు లోక్ రక్షక్ రిక్రూట్ మెంట్ బోర్డు నుండి అందుకొంటున్నారు. ఈ విషయం లో సత్వరమే స్పందించినందుకు గాను గుజరాత్ ముఖ్యమంత్రి ని మరియు ఆయన యొక్క జట్టు ను ప్రధాన మంత్రి అభినందించారు. ఇటీవలి కాలాల్లో పది వేల మంది యువతీయువకుల కు గుజరాత్ లో నియామక పత్రాల ను అందించడం జరిగింది, తదుపరి ఒక సంవత్సర కాలం లో 35 వేల కొలువుల ను భర్తీ చేయాలనే లక్ష్యాన్ని పెట్టుకోవడమైంది అని ప్రధాన మంత్రి తెలిపారు.

గుజరాత్ లో ఉపాధి మరియు స్వతంత్రోపాధి తాలూకు అనేక అవకాశాల ను కల్పించిన ఖ్యాతి రాష్ట్రం యొక్క కొత్త పారిశ్రామిక విధానాని దే అని ప్రధాన మంత్రి అన్నారు. ఓజస్ వంటి డిజిటల్ ప్లాట్ ఫార్మ్ స్ ను మరియు 3వ, ఇంకా 4వ శ్రేణి పోస్టుల లో ఇంటర్ వ్యూ ప్రక్రియ ను అంతం చేయడాన్ని ఆయన ప్రశంసించారు. 'అనుబంధం' మొబైల్ ఏప్ మరియు వెబ్ పోర్టల్ ద్వారా రాష్ట్రం లో ఉద్యోగాల ను ఆశిస్తున్న వారిని, ఉద్యోగాల ను ఇచ్చే వారిని సంధానిస్తూ ఉపాధి కల్పన ప్రక్రియ ను సాఫీ గా మార్చడం జరుగుతోంది. ఇదే విధం గా, గుజరాత్ పబ్లిక్ సర్వీస్ కమిశన్ యొక్క సత్వర భర్తీ నమూనా కు జాతీయ స్థాయి లో ప్రశంస దక్కింది.

రాబోయే నెలల్లో ఈ విధమైనటువంటి రోజ్ గార్ మేళాల ను జాతీయ స్థాయి లోను, రాష్ట్రాల స్థాయి లోను ఏర్పాటు చేయడం జరుగుతూనే ఉంటుంది అని ప్రధాన మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం 10 లక్షల నౌకరీల ను ఇవ్వడం కోసం పాటుపడుతూ ఉంటే, మరో వైపు నుండి రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా ఈ ఉద్యమం తో జతపడుతున్నాయి; దీనితో ఉపాధి అవకాశాల సంఖ్య గణనీయం గా పెరగగలదు. "ఇది వరుస లో ఆఖరి వ్యక్తి కి సైతం సేవల ను అందజేయడం మరియు ప్రభుత్వ పథకాల ను అందరి వద్ద కు చేరవేయడం వంటి ఉద్యమాల ను బాగా బలపరుస్తుంది", అని ఆయన అన్నారు.

భారతదేశం 2047వ సంవత్సరానికల్లా అభివృద్ధి చెందిన దేశం హోదా ను సాధించుకొనే దిశ లో సాగిపోయే క్రమం లో ఈ యువజనుల కు మహత్వపూర్ణమైన భూమిక ఉంది అని ప్రధాన మంత్రి నొక్కిచెప్తూ, సమాజం పట్ల, దేశం పట్ల వారి యొక్క కర్తవ్యాన్ని వారు నెరవేర్చవలసి ఉంది అంటూ వారి కి విజ్ఞప్తి చేశారు.

ఒక ఉద్యోగాన్ని సంపాదించుకోవడం తోనే వారి ఎదుగుదల సమాప్తం అయినట్లు భావించకుండా నేర్చుకొంటూ ఉండడాన్ని మరియు నైపుణ్యాన్ని సాధించడాన్ని కొనసాగించండి అని కూడా వారి ని ఆయన కోరారు. "ఇది మీకు అనేక ద్వారాల ను తెరుస్తుంది. మీ యొక్క ఉద్యోగాన్ని సమర్పణ భావం తో నిర్వహిస్తుండడం మీకు ఎల్లలు లేనటువంటి సంతృప్తి ని ఇవ్వడం తో పాటు గా వృద్ధి మరియు పురోగతి తాలూకు తలుపుల ను తెరుస్తుంది" అని పలుకుతూ ప్రధాన మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

ప్రత్యేక ప్రచారం 2.0 కింద కొనసాగుతున్న బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యకలాపాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30: ప్రత్యేక ప్రచారం 2.0ను 2 అక్టోబర్ నుంచి 31 అక్టోబర్ 2022 వరకు బొగ్గు మంత్రిత్వ శాఖ చురుకుగా చేపడుతున్నది. ఈ ప్రచారం సందర్భంగా, ప్రచార పర్యవేక్షణ, అమలు కోసం మంత్రిత్వ శాఖలు/ విభాగాల క్షేత్ర/ అవుట్ స్టేషన్ కార్యాలయాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.

దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు క్షేత్రాలలో పరిశుభ్రత డ్రైవ్ ను చేపడుతున్నారు. ప్రత్యేక ప్రచార చొరవల కింద నేటి వరకూ 1949224 చదరపు అడుగుల ప్రదేశాన్ని శుభ్రం చేయగా, 3644.34 మెట్రిక్ టన్నుల చెత్తను విసర్జించడం ద్వారా రూ.18.546 కోట్ల రూపాయలను ఆర్జించారు. చెత్తను, వ్యర్థాలను విసర్జించిన అనంతరం ఖాళీ అయిన చోటును అదనపు పార్కింగ్ స్పేస్‌గా, కార్యాలయంలో కూర్చునేందుకు ఏర్పాట్లు, స్టోరేజ్, వెడల్పైన దారులు, హార్టికల్చర్ కార్యకలాపాలు, సౌందర్యీకరన తదితర ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు.

ఈ ప్రచారం కార్యాలయాలు, కాలనీలలో ఎంతో ఉత్సాహాన్ని సృష్టించడమే కాక సిబ్బంది పని సంస్కృతిని సానుకూలంగా ప్రభావితం చేస్తోంది.

బొగ్గు మంత్రిత్వ శాఖ 28.10.2022న శాస్త్రి భవన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా, చెప్పుకోదగిన సంఖ్యలో సిబ్బంది రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు.

బాన్సువాడలో రెండువేల ఏళ్లనాటి పాత్ర.. ప్రాకృత భాష, బ్రహ్మీ లిపిలో లఘుశాసనం

నిజామాబాద్, అక్టోబర్ 30:రెండు వేల ఏళ్లనాటి పాత్ర ఒకటి లభ్యమయింది కామారెడ్డి జిల్లా బాన్సువాడలో. ఈ మేరకు తెలుగు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, పబ్లిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ హిస్టరీ, ఆర్కియాలజీ హెరిటేజ్ సంస్థ (ప్రిహా) ప్రధాన కార్యదర్శి ఎంఏ శ్రీనివాస్ తెలిపారు. బాన్సువాడ సమీపంలోని బోర్లాం గ్రామంలో ఓ మట్టిదిబ్బపై ఈ పాత్ర లభించినట్టు చెప్పారు.

దీనిపై క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దానికి చెందిన ప్రాకృత భాష, బ్రహ్మీ లిపిలో లఘుశాసనం ఉన్నట్టు పేర్కొన్నారు.మంజీరా నదీ పరీవాహక ప్రాంతంలో దొరికిన బ్రహ్మీ లఘు శాసనాల్లో ఇది ఆరోదని శ్రీనివాస్ వివరించారు. మంజీరా నదికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఇది లభించినట్టు పే

జాగృత్ న్యూరో క్యాంపుకు విశేష ఆదరణ

ఖమ్మం, అక్టోబర్ 30 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరం నడిబొడ్డున గల జాగృత్ గ్యాస్ట్రో, న్యూరో, యూరో, ఎండోక్రైన్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన న్యూరో క్యాంపుకు విశేష ఆదరణ లభించింది. ప్రపంచ పక్షవాత (వరల్డ్ బ్రెయిన్ స్ట్రోక్) దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ క్యాంపులో మెదడుకు సంబంధించిన వివిధ రుగ్మతలపై కేవలం 3000 రూపాయల విలువైన పరీక్షలను కేవలం 600 రూపాయిల కే తలపెట్టారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు సాగిన ఈ క్యాంపులో సుమారు 250 మంది కీ పైగా హాజరయ్యారు. కాగా స్క్రీనింగ్ టెస్ట్ లో సుమారు 50 మందికి బ్రెయిన్ స్ట్రోక్ కు ఉన్నట్లు తొలిసారిగా నిర్ధారించడం జరిగింది. అదేవిధంగా 20 మందికి బీపీ, ముప్పై మందికి షుగరు, 20 మందికీ కొలెస్ట్రాల్, 10 మందికీ హార్ట్ ప్రాబ్లం ఉన్నట్లు తొలిసారిగా ఈ పరీక్ష ద్వారా నిర్ధారించడం జరిగింది. డాక్టర్ రాజశేఖర్ గౌడ్, డాక్టర్ నిఖిల్ రేపాకలా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్. పరదేశి, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ మనోజ్, డాక్టర్ శ్రీకాంత్, పి ఆర్ ఓ లు నవీన్, కళ్యాణ్, బాబు, సతీష్, ఆసుపత్రి సిబ్బంది ఫాతిమా, బేబీ, కృష్ణ, వాసు, లోకేష్, కళ్యాణ్, వెంకట్ ,భాగ్యలక్ష్మి, కృష్ణ, నర్సింహారావు, స్వీటీ, జబ్బార్, రమేష్, ల్యాబ్ సిబ్బంది స్వప్న, ఉపేందర్, సాయి, శ్రీను, కళ్యాణ్, మెడికల్ సిబ్బంది కిరణ్, సాయి, లక్ష్మి, సౌందర్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఐఎన్ఎల్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పరిశ్రమల కేంద్రం 4.0- కల్పతరు భాగస్వామ్య శిఖరాగ్ర సదస్సు

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్), కేంద్ర ఎలక్ట్రానిక్స్ , ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సాఫ్ట్ వెర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా కలిసి విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ఆర్ఐఎన్ఎల్ లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆూఇ) పరిశ్రమల కేంద్రం 4.0- కల్పతరు నెలకొల్పాయి. కేంద్రానికి ఆర్ఐఎన్ఎల్ అందిస్తున్నసహకారం, ఇతర అంశాలను శుక్రవారం జరిగిన ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆూఇ) పరిశ్రమల కేంద్రం 4.0- కల్పతరు భాగ్వస్వామ్య సదస్సులో చర్చించడం జరిగింది.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో ఏర్పాటైన కల్పతరు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆూఇ) పరిశ్రమల కేంద్రం 4.0 దేశంలో ఉక్కు పరిశ్రమ మరియు ఇతర పరిశ్రమల కోసం దేశవ్యాప్తంగా పనిచేస్తున్న అనేక స్టార్టప్‌లను ఒక వేదికపైకి తీసుకువస్తుందని కేంద్రం సలహాదారుగా వ్యవహరిస్తున్న ఆర్ఐఎన్ఎల్ సీఎండీ శ్రీ అతుల్ భట్ తెలిపారు. దేశ ఉక్కు పరిశ్రమ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కల్పతరు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆూఇ) పరిశ్రమల కేంద్రం 4.0 డిజిటల్ పరిష్కారాలు అందించే కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని శ్రీ అతుల్ భట్ అన్నారు. కల్పతరు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆూఇ) పరిశ్రమల కేంద్రం 4.0 కి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని శ్రీ అతుల్ భట్ హామీ ఇచ్చారు. భాగస్వామ్య పరిశ్రమలకు స్వాగతం పలికిన సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ శ్రీ అరవింద్ కుమార్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పరిశ్రమల కేంద్రం 4.0 తో కలిసి పనిచేయాలని కోరారు. భాగస్వామ్య సంస్థలు తమ సంస్థల్లో పరిశ్రమ 4.0ని త్వరితగతిన అమలు చేసి ప్రయోజనాలను పొందాలని కోరారు. సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆూఇ) తన 21వ కేంద్రాన్ని ఆర్ఐఎన్ఎల్ లో నెలకొల్పింది. భారత పరిశ్రమలు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్లకు కల్పతరు సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఆూఇ) ఇండస్ట్రీ 4.0 పరిష్కారాలను అందిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.

వినియోగదారుల మంత్రిత్వవిభాగ, ప్రత్యేక ప్రచార కార్యక్రమం 2.0 కింద 156 ప్రజా ఫిర్యాదుల అప్పీళ్ళను పరిష్కరించింది

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:వినియోగదారుల వ్యవహారాల విభాగం దేశవ్యాప్తంగా గల కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలు, సంస్థలలో పరిశుభ్రతకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం 2.0లో పాల్గొంటున్నది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్, నేషనల్ టెస్ట్‌హౌస్, నేషనల్ కన్స్యూమర్ కో ఆపరేటివ్ ఫెడరేషన్, నేషనల్ కన్స్యూమర్ కమిషన్‌లలో ఈ ప్రచార కార్యక్రమానికి సంబంధించి మొత్తం 73 కార్యాలయాలు గుర్తించడం జరిగింది.ఈ ప్రచార కార్యక్రమం అక్టోబర్ 2న ప్రారంభమైంది. 2022 అక్టోబర్ 31న ముగుస్తుంది.

ఈ 2.0 ప్రత్యేక స్వచ్ఛతా ప్రచార కార్యక్రమానికి వినియోగదారుల వ్యవహారాల విభాగం ముందస్తు ఏర్పాట్ల దశను నిర్వహించింది. ఇందులో స్వచ్ఛతా కార్యక్రమంలో దృష్టి పెట్టవలసిన అంశాలు, తొలగించవలసిన రికార్డుల ను నిర్ణయించడం జరిగింది. అలాగే 73 ప్రాంతాలకు సంబంధించి సిపిడబ్ల్యుడి, ఇతర నిర్వహణా కాంట్రాక్టర్లతో చర్చించే అంశంపైనా నిర్ణయించడం జరిగింది.

ఈ ప్రచార కార్యక్రమం సందర్భంగా గౌరవ పార్లమెంటు సభ్యుల నుంచి వచ్చిన లేఖలకు సమధానాలు ఇవ్వడం జరిగింది. రెండు అంతర్ మంత్రిత్వశాఖల రెఫరెన్సులపై అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. 1516 ప్రజాఫిర్యాదులు అందగా 26.10.2022 తేదీ వరకు 1074 ఫిర్యాదులు అంటే 70 శాతం ఫిర్యాదులకు సమాధానాలు పంపం పూర్తయింది. 156 ప్రజా ఫిర్యాదుల అప్పీళ్లను పరిష్కరించారు.

ఇక రికార్డుల నిర్వహణకు సంబంధించి, 15,285 భౌతిక ఫైళ్లను గుర్తించి, 13,131 ఫైళ్లను సమీక్షించిన అనంతరం 7061 భౌతిక ఫైళ్లను డిజిటలైజ్ చేసి , భౌతిక ఫైళ్లను తొలగించడం జరిగింది. ఇక 602 ఈ ఆఫీస్ కేటగిరీ కింద ఈ ఫైల్స్‌ను సమీక్షకు పెట్టగా 473 ఈ ఫైల్స్‌ను మూసివేయడం జరిగింది. దీనితో 86 శాతం గుర్తించిన రికార్డులను ఇప్పటివరకు మూసివేయడం జరిగింది. ప్రస్తుత ప్రచార కార్యక్రమం కింద చిత్తును అమ్మివేయడం ద్వారా 2,38,268 రూపాయలు రాబడి వచ్చింది. 5,121 చదరపు అడుగుల స్థలం ఖాళీ అయింది.

దేశవ్యాప్తంగా ఈ విభాగానికిగల కార్యాలయాలలో మొక్కల పెంపకానికి సంబంధించి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది. దీని ఫలితంగా ఐఐఎల్ఎం, ఎన్‌టిహెచ్, బిఐఎన్ క్యాంపస్‌లలో 500 మొక్కలను నాటడం జరిగింది. ఇంధన సమర్థత కలిగిన లైటింగ్, అన్ని క్యాంపస్‌లలో విద్యుత్ దీపాలను ఎల్.ఇ.డి లైట్లతో అమర్చడం వంటివి చేపట్టడం జరిగింది.

అత్యుత్తమ విధానాలను అనుసరించడంలో భాగంగా ,రెగ్యులర్‌ప్రాతిపదికన చిత్తు వ్యర్థాలను తొలగించేందుకు అలాగే మార్కెట్‌లోని వినియోగదారులు తమకు ఏవైనా ఫిర్యాదులు ఉంటే వాటిని వినియోగదారుల కమిషన్ లో ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఈ 'దాఖిల్' లో దాఖలు చేయగల్సిందిగా వినియోగదారులకు అవగాహన కల్పించడానికి సబార్డినేట్ సంస్థలు

ఎం.ఎస్.టి.సి (భారత ప్రభుత్వ ఎంటర్ ప్రైజెస్)తో ఎం.ఒ.యును కుదుర్చుకుంది.

ప్రచారం దశలో , ముందస్తు దశలో రీమోడల్ సెక్షన్‌ను 5వ ఫ్లోర్‌లో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో గ్రెయిన్ టెస్టింగ్ లేబరెటరీని ఏర్పాటు చేశారు. గౌరవ మంత్రి వర్యుల ఆదేశానుసారం, గ్రెయిన్ టెస్టింగ్ లేబరెటరీని రూమ్ నెంబర్ 545 నుంచి ఎన్.టి.హెచ్ ఘజియాబాద్‌కు మార్చడం జరిగింది. మొత్తం రూమ్‌ను యువ ప్రొఫెషనల్స్ , అధికారుల కోసం పునరుద్ధరించారు.

అక్టోబర్31వ తేదీన కేవడియాలో ప్రధాన మంత్రి సమక్షంలో ప్రదర్శనను ఇవ్వనున్న ఆదివాసీ బాలల సంగీతమయ దళం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:బనాస్ కాంఠా జిల్లా లోని అంబాజీ పట్టణానికి చెందిన ఆదివాసీ బాలల తో కూడినటువంటి సంగీతమయ దళం అక్టోబర్ 31వ తేదీ నాడు కేవడియా లో ప్రధాన మంత్రి సమక్షం లో ప్రదర్శన ను ఇవ్వనుంది. రాష్ట్రీయ ఏక్ తా దివస్ సందర్భం లో కేవడియా ను ప్రధాన మంత్రి సందర్శించనున్నారు.

ప్రధాన మంత్రి ఎదుట సంగీత మయ దళం ప్రదర్శన ను ఇవ్వడం అనేది ఇదే మొట్టమొదటి సారి కాదు. ఇంతకు ముందు 2022 సెప్టెంబర్ 30వ తేదీ న ప్రధాన మంత్రి సార్వజనిక కార్యక్రమం కోసం గుజరాత్ లోని అంబాజీ ని చేరుకొన్న ప్పుడు ఆయన కు స్వాగతం పలుకుతూ ఈ బ్యాండు తన కళారూపాన్ని ప్రదర్శించింది. ఆ తరుణం లో విభిన్న అభివృద్ధి పథకాల ను దేశ ప్రజల కు ప్రధాన మంత్రి అంకితం చేయడం తో పాటు గా 7200 కోట్ల రూపాయల కు పైగా విలువ కలిగిన పథకాల కు శంకుస్థాపన కూడా చేశారు.

యువ సంగీతకారుల దళం ఇచ్చిన ప్రదర్శన ను ప్రధాన మంత్రి ప్రశంసించడం ఒక్కటే కాకుండా ఆ కార్యక్రమాన్ని ఆనందించారు కూడాను. అంతేకాదు, సార్వజనిక కార్యక్రమం ఆరంభం అయ్యే కంటే ముందే వారి తో ఆయన స్వయం గా మాట్లాడారు. ఆయన తన యువ మిత్రుల ను ప్రోత్సహించడం కోసం, వారితో కలసి ఒక సమూహ ఛాయాచిత్రం లో పాల్గొన్నారు.

అంతటి అసాధారణ సంగీత కౌశలాన్ని నేర్చుకొన్న ఈ ఆదివాసీ బాలల గాథ తెలుసుకోదగ్గది గా ఉంది. ఈ బాలలు ఒకప్పుడు వారి కనీస అవసరాల ను తీర్చుకోవడం కోసం మరియు చదువుకోవడం కోసం పోరాటం సలుపుతూ వచ్చారు. వారు చాలా సార్లు అంబాజీ దేవాలయం సమీపం లో కనపడుతూ మరి ఆగంతుకుల ఎదుట భిక్ష ను అడుగుతూ ఉండే వారు. శ్రీ శక్తి సేవా కేంద్ర పేరు తో ఉన్నటువంటి అక్కడి ఒక ఎన్ జిఒ ఈ బాలల కు విద్య ను నేర్పించడానికే కాకుండా వారి లోని ప్రావీణ్యాల ను వెలికితీయడం కోసం కూడా ను వారి తో కలసి పనిచేసింది. మ్యూజికల్ బ్యాండు తో ఉన్నటువంటి ఆదివాసీ బాలల కు ఎన్ జిఒ శ్రీ శక్తి సేవా కేంద్రం నైపుణ్యాల ను కూడా అలవరచింది.

యువ సంగీత మేళం యొక్క ప్రదర్శన ను ప్రధాన మంత్రి ఎంతగా ఆస్వాదించి మరి వారిని మెచ్చుకొన్నా రంటే రాష్ట్రీయ ఏక్ తా దివస్ సందర్భం లో, అక్టోబర్ 30వ తేదీ నాడు, సందర్భం లో బ్యాండు ను కేవడియా కు ఆహ్వానించారు కూడాను. తద్వారా, ఆ చరిత్రాత్మక దినాన జరిగే కార్యక్రమం లో సంగీతకారులు పాలుపంచుకో వడంతో పాటు గా ప్రదర్శన ను కూడా ఇచ్చే అవకాశాన్ని పొందాలి అని ప్రధాన మంత్రి తలచారు.

అక్టోబర్ 31వ తేదీ నాడు, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ కేవడియా ను సందర్శించనున్నారు. ఆ రోజు న సర్ దార్ పటేల్ గారి 147వ జయంతి సందర్భం లో ఆయన కు ప్రధాన మంత్రి శ్రద్ధాంజలి ని ఘటించనున్నారు. ఏక్ తా దివస్ కవాతు లో కూడా ప్రధాన మంత్రి పాలుపంచుకోవడం తో పాటు గా, లాల్ బహాదుర్ శాస్త్రి నాశ్ నల్ అకెడమి ఆఫ్ అడ్ మినిస్ ట్రేశన్ లో ఫౌండేశన్ కోర్సు ను అభ్యసించేటటువంటి వివిధ సివిల్ సర్వీసుల కు చెందిన అధికారి శిక్షణార్థుల తో మాట్లాడనున్నారు.

గుర్తింపు లేకున్నా గుట్టుగా నడుపుతున్నరు.. పాఠశాలలపై పర్యవేక్షణ లేదు

హైదరాబాద్, అక్టోబర్ 30:నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి ఘటన జరిగిన బంజారాహిల్స్‌లోని డీఏవీ పాఠశాలకు 5వ తరగతి వరకే పాఠశాల విద్యాశాఖ (డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్) నుంచి అనుమతి ఉంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా అక్కడ 6, 7 తరగతులను నిర్వహిస్తోంది. చిన్నారిపై లైంగిక దాడి జరగడంతోనే ఈ విషయం కూడా అధికారుల తనిఖీల్లో బయట పడింది. లేకుంటే ఇక అంతే సంగతులు. ఇలా ఈ ఒక్క పాఠశాలే కాదు రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఈ తరహా పాఠశాలలు నిబంధలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనైతే అనుమతిలేని పాఠశాలలు అధికంగా ఉంటాయని విద్యా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

పాఠశాలకు అనుమతి తీసుకోవాలంటే ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు, ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు, ఆరు నుంచి పదో తరగతి వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి వరకు ఉంటుంది. లేదా ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇలా అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఈ రకంగానే ప్రైవేట్ స్కూళ్లకు పాఠశాల విద్యాశాఖ అనుమతి ఇస్తోంది. కానీ చాలా వరకు స్కూళ్లు మాత్రం దీనికి భిన్నంగా కేవలం 1 నుంచి ఏడో తరగతి లేదా ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు అనుమతి తీసుకొని పదో తరగతి వరకు నడిపిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు అనుమతి తీసుకున్న కొన్ని పాఠశాలలు అనుమతి లేకున్నాగానీ ప్రవేశాలప్పుడు పదో తరగతి వరకు అడ్మిషన్లు తీసుకొని పరీక్షలప్పుడు సమీపంలోని మరో ప్రైవేట్ పాఠశాలతో కుమ్మక్కై దాని తరపున విద్యార్థులను పంపించి పరీక్షలు రాయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇది పాఠశాల విద్యాశాఖ అధికారులకు తెలిసే జరుగుతున్నా.. అధికారులు మాత్రం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో అనుమతి లేని పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. విద్యా సంవత్సరం ఆరంభంలోనే తనిఖీ చేసీ వీటిని అడ్డుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు ఏంపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 40,898 పాఠశాల్లో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 30,135 ప్రభుత్వ పాఠశాలల్లో 27,68,595 మంది విద్యార్థులు ఉంటే, 10,763 ప్రైవేట్ బడుల్లో 32,37,749 మంది విద్యార్థులు చదువుతున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాలలు దాదాపు 4,666 వరకు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలు వందలు, వేల సంఖ్యల్లోనే ఉన్నట్లు అంచనా. ఇరుకు వీధుల్లో చిన్న చిన్న భవనాల్లో స్కూలు బోర్డులు పెట్టి వీటిని నడిపిస్తున్నారు.

ఒక్క గ్రేటర్ హైదరాబాద్ నగరంలోనే ఇవి భారీగా ఉంటాయని అంచనా. ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహించేందుకు అనుమతులు తీసుకోవాలని 2015లోనే ప్రభుత్వం సూచించింది. అయినా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు అనుమతులు తీసుకుని 5వ తరగతి వరకు కొందరు నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇక ప్లే స్కూల్ సంఖ్య మాత్రం హైదరాబాద్ నగరంలో భారీగా పెరిగింది.

వేటికి అనుమతి ఉందో లేదో తెలియకుండానే విద్యార్థుల తల్లిదండ్రులు వాటిల్లో తమ పిల్లలను లక్షల్లో ఫీజులు చెల్లించి చేర్పిస్తున్నారు. ఇదిలా ఉంటే అనుమతి లేని పాఠశాలలు వంద వరకు మాత్రమే ఉంటాయని అధికారిక వర్గాలు స్పష్టం చేస్తుండటం గమనార్హం.

ఒకరకంగా చెప్పాలంటే అధికారుల వద్ద దీనికి సంబంధించిన పూర్తి స్థాయి సమాచారం లేనట్లుగా తెలుస్తోంది. అసలు గుర్తింపు పాఠశాలలు ఎన్ని ఉంటాయనే సమాచారాన్ని అధికారులు వెల్లడించడంలేదు. మరోవైపు గుర్తింపు లేకున్నాగానీ ఇష్టారాజ్యంగా స్కూల్ యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి. మరోవైపు అధికారులు తనిఖీలకు వెళ్లినసమయంలో అన్ని రకాల ధ్రువపత్రాలను సమర్పించినట్లుగా చూపిస్తున్నారు. ట్రాఫిక్, అగ్నిమాపక శాఖ వంటి అనుమతుల్లేకుండానే నడిపిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

సరైన మౌలిక వసతులు, ఆటస్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి లేని బడులకు పాఠశాల విద్యాశాఖ అనుమతులు ఇవ్వకపోవడంతో కొన్ని ప్రైవేట్ స్కూల్స్ అనుమతి లేకుండానే వీటిని నిర్వహిస్తున్నాయి. ప్రవేశాల సమయంలో అనుమతి ఉన్నట్లుగా, పరీక్షలప్పుడు మాత్రం అనుమతి ఉన్న వేరే స్కూల్ నుంచి పరీక్షలు రాయిస్తున్నారు. అయితే పాఠశాలల అనుమతి, స్కూళ్ల వివరాలన్నీ తెలియని తల్లిదండ్రులు తమ పిల్లలను అనుమతి లేని స్కూళ్లో చేర్పించేస్తున్నారు. అయితే దీనిపై కొన్నేళ్లుగా వివిధ వర్గాల నుంచి అనేక ఫిర్యాదులు అధికారులకు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖ వెబ్‌సైట్‌లో అందరూ చూసుకునేలా ప్రైవేట్ బడుల సమాచారం పొందుపర్చాలని అధికారులు ఈమేరకు నిర్ణయించారు. ఇటీవల బంజారాహిల్స్‌లోని డీఏవీ పాఠశాల ఘటన నేపథ్యంలో అధికారులు తేరుకొని ఈ చర్యలు చేపట్టారు.

పుద్దుచ్చేరి ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్లక్ష్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:: ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల పుద్దుచ్చేరి ప్రభుత్వ ఆస్పత్రి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. అంబులెన్స్ లో కనీస వసతి అయిన స్ట్రెచర్ లేకపోవడంతో పుద్దుచ్చేరి రైల్వేస్టేషన్ లో అనారోగ్యంతో బాధపడుతున్న బాలుడు కుప్పకూలిపోయాడు. దీంతో బాలుడిని స్థానికులు ట్రాలీలో తీసుకొచ్చారు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పుద్దుచ్చేరి ఆస్పత్రికి తమిళసై బయలుదేరి వెళ్లారు.

ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు -2022!

కవి మిత్రులకు విజ్ఞప్తి

* 35 వ ' ఉమ్మడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డు_2022' కోసం కవుల నుండి కవితా సంపుటాలను ఆహ్వానిస్తున్నాము.

* అవార్డు పరిశీలన కోసం 2022 సం.లో ప్రచురింప బడిన కవితా సంపుటాలను మాత్రమే పంపుకోవాలి.

*ఎంపికైన అవార్డు విజేతకు 6000 రూ నగదు మరియు షీల్డ్ తో సత్కారం ఉంటుంది.

* 31.12.2022 తేదీ లోగా నాలుగు ప్రతులు ఈ చిరునామాకు పంపి సహకరించగలరు

డా. ఉమ్మడిశెట్టి రాధేయ,
(అవార్డు వ్యవస్థాపకులు)
13.1.606.1 షిర్డీ నగర్,
రెవిన్యూ కాలనీ
అనంతపురం- 515001
మొబైల్:9985171411

భారతదేశంలో తయారైన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యాపార సమాజాన్ని కోరిన కేంద్ర వాణిజ్య మంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:కేంద్ర వాణిజ్యం , పరిశ్రమలు, వినియోగదారుల వ్యవహారాలు, ఆహార , ప్రజా పంపిణీ, జౌళి శాఖల శాఖా మంత్రి శ్రీ పీయూష్ గోయల్ హైదరాబాద్ లో అఖిల భారత వైశ్య ఫెడరేషన్ (ఎఐవైఎఫ్)ను ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశం లో తయారైన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యాపార , వాణిజ్య వర్గాలను ఆయన కోరారు.

భారత దేశం లో పరిశ్రమలు , తయారీ రంగాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని మంత్రి ఉద్ఘాటించారు. ఇది ఉపాధిని పెంపొందించడానికి, మన పౌరుల జీవితాలలో సంవృద్ధిని తీసుకురావడానికి దోహద పడుతుందని అన్నారు. ప్రయాణికులు, పర్యాటకులు తమ ప్రయాణ బడ్జెట్లో కనీసం 5 శాతాన్ని స్థానికంగా తయారు చేసిన ఉత్పత్తులపై ఖర్చు చేయాలని ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపును మంత్రి సమర్థించారు. ప్రతిభావంతులైన మన చేతివృత్తుల వారు, హస్తకళాకారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మద్దతు ఇవ్వడానికి , ప్రోత్సహించడానికి అర్హులని మంత్రి అన్నారు.

గత 30 సంవత్సరాలలో భారత దేశ జీడీపీ 11.8 రెట్లు పెరిగిందని శ్రీ గోయల్ వివ రించారు. ఒకప్పుడు జనాభాలో అధిక భాగం మందికి ఆహారం, దుస్తులు , నివాస వసతి వంటి జీవితానికి అవసరమైన ప్రాథమిక అవసరాలకు భరోసా లేని పరిస్థితి ఉండేదని ఆయన గుర్తు చేశారు. జీవనావసరాల కోసం నిరంతర పోరాటం నుండి ప్రజలను విముక్తులను చేసే నిర్మాణాత్మక సంస్కరణలపై ప్రభుత్వం విస్తృతంగా దృష్టి సారించడం వల్ల ఇప్పుడు పరిస్థితి గణనీయంగా మెరుగుపడిందని ఆయన అన్నారు.

చాలా ప్రాథమిక అవసరం అయిన సురక్షితమైన పారిశుధ్యం దిశగా దేశంలోని ప్రతి ఇంటికి 12 కోట్లకు పైగా మరుగుదొడ్లను నిర్మించడంలో ప్రభుత్వం సాధించిన విజయం తన హృదయాన్ని ఆకట్టుకున్న మంచి సంస్కరణ అని ఆయన అన్నారు. "ఇది మరుగుదొడ్లకు సంబంధించిన విషయం కాదు, ముఖ్యంగా మన మహిళల హుందా ఎబీ, ఆత్మగౌరవానికి సంబంధించినది" అని ఆయన అన్నారు.

జాతీయ ఆహార భద్రత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద ఆహార ధాన్యాలను సరఫరా చేయడం ద్వారా దాదాపు 80 కోట్ల మంది పౌరులకు ఆహార భద్రతను ప్రభుత్వం నిర్ధారించిందని, ప్రతి వ్యక్తికి నెలకు అదనంగా 5 కిలోల ఆహార ధాన్యాలను సరఫరా చేసిందని మంత్రి తెలిపారు. నిజంగా అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడానికి వారి డబ్బును బాగా ఉపయోగిస్తుండటం పన్ను చెల్లింపుదారులకు సంతృప్తి కలిగించే విషయంగా ఉండాలని ఆయన అన్నారు. 50 కోట్ల ప్రజలకు ప్రస్తుతం ఉచిత , నాణ్య మైన ఆరోగ్య సంరక్షణ ను అందిస్తున్నామని, జల జీవన్ మిషన్ లో భాగంగా కుళాయిల ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛ మైన తాగునీరు అందిస్తున్నామని ఆయన వివరించారు.

మన జనాభా, ముఖ్యంగా మన యువత ఎదుగుదల , అభివృద్ధికి, నాయకత్వం వహించే కార్యకలాపాలను చేపట్టడానికి స్వేచ్ఛనివ్వడానికి, తద్వారా మన నమ్మశక్యం కాని జనాభా డివిడెండ్ ను పొందడం లో సహాయపడటానికి ఈ చొరవలన్నింటినీ పునాది గా ఆయన పేర్కొన్నారు. మన యువత ఇప్పుడు అవసరాల కోసం పోరాటాల నుండి విముక్తి పొందింది. అత్యంత ఆకాంక్షతో ఉంది. వారు ఆవిష్కర్తలు , వ్యవస్థాపకులుగా మారాలని , వృద్ధిని నడపాలని ఆకాంక్షిస్తున్నారు", అని ఆయన అన్నారు. మహిళల ప్రాథమిక అవసరాలను, ముఖ్యంగా రుతుస్రావ పరిశుభ్రతను కాపాడాల్సిన ఆవశ్యకత గురించి మంత్రి మాట్లాడారు. యుక్తవయసు వచ్చాక బాలికలు పాఠశాలలకు దూరమవడంపై ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, ప్రభుత్వం శానిటరీ న్యాప్కిన్లను చాలా తక్కువ ధరలకు అందిస్తోందని నొక్కిచెప్పారు.

రుతుస్రావ పరిశుభ్రతకు సంబంధించిన వివిధ అంశాల గురించి మహిళలకు అవగాహన కల్పించి వారిని సంరక్షించడానికి , శక్తివంతం చేయడానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే ఏడాదిలో దేశంలోని ప్రతి ఒక్క మహిళకు శానిటరీ ప్యాడ్లపై అవగాహన, అందుబాటు ఉండేలా కృషి చేయాలని ఎఐవిఎఫ్ ను మంత్రి కోరారు.

అభివృద్ధి చెందిన దేశంగా, విశ్వగురువుగా ఎదిగే దిశగా నిర్ణయాత్మక చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని మంత్రి ఉద్ఘాటించారు. భారత దేశం లోని భారీ యువ జనాభాకు ఈ అన్వేషణను ముందుకు తీసుకువెళ్లే సామర్థ్యం ఉందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ రోజు ప్రపంచంలో భారతదేశం మాత్రమే ప్రకాశవంతమైన ప్రదేశం. ప్రపంచం గొప్ప ఆశలతో భారతదేశం వైపు చూస్తోంది" అని ఆయన అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు ప్రస్తుతం భారత దేశంతోఎఫ్ టి ఎ ల లోకి ప్రవేశించాలనిఆకాంక్షిస్తున్నాయని, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎఫ్ టీ ఏ నుకేవలం 88 రోజుల్లో భారత దేశం, యుఎఇ మధ్య కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. మిగిలిన జిసిసి దేశాలు కూడా భారతదేశంతో ఎఫ్ టిఎలపై సంతకాలు చేయడానికి సన్నద్ధమవుతున్నాయని ఆయన అన్నారు.మ న మూలాలకు మళ్లీ వెళ్లాల్సినఅవసరాన్ని గురించి ప్రధాన మంత్రి గట్టిగా చెప్పారని అంటూ, భారత దేశ చరిత్ర , సంస్కృతి, సంప్రదాయాలు, విలువవ్యవస్థలు , గొప్ప బలమైనసామర్థ్యం కలిగి ఉన్నాయని అన్నారు.

సామాజిక వివక్షకు చరమగీతం పాడాలని, విభజన ధోరణులకు నవ భారతంలో స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇచ్చిన 'పంచ ప్ర

ఎన్నికల తర్వాత ఆ కమిటీ ఇంటికే.. : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయడానికి కమిటీని ఏర్పాటుకు చేసేందుకు గుజరాత్ కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీనిపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. దీని వెనుక ఉద్దేశం ఏంటని నిలదీశారు. యూనిఫామ్ సివిల్ కోడ్‌ను అమలు చేయాలనుకుంటే.. బీజేపీ దాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని.. ఈ దిశగా అడుగులు వేసేందుకు లోక్‌సభ ఎన్నికల కోసం వేచి చూస్తోందా? అని ప్రశ్నించారు.

భావ్‌నగర్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. గుజరాత్ ప్రభుత్వ నిర్ణయంపై మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించారు. బీజేపీ ఉద్దేశం సరైంది కాదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 44లో యూనిఫాం సివిల్ కోడ్‌ను రూపొందించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టంగా ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం అన్ని వర్గాల సమ్మతితో.. వారిని కలిసి ఒక యూనిఫాం సివిల్ కోడ్‌ను రూపొందించాలి అన్నారు. ఇంతకు ముందు ఉత్తరాఖండ్ ఎన్నికలకు ముందు బీజేపీ ఇలాంటి కమిటీనే ఏర్పాటు చేసిందని కేజ్రీవాల్ గుర్తు చేసింది.

ఎన్నికల్లో గెలిచిన తర్వాత కమిటీ ఇంటికి వెళ్లిందని, తాజాగా గుజరాత్ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మరో కమిటీ ఏర్పాటు చేశారని, ఈ కమిటీ సభ్యులు సైతం ఎన్నికల తర్వాత వారి ఇండ్లకు తిరిగి వెళ్తారన్నారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో ఇలాంటి కమిటీలను ఎందుకు వేయలేదని కేజ్రీవాల్ ప్రశ్నించారు. యూనిఫాం సివిల్ కోడ్‌ను అమలు చేయడమే వారి ఉద్దేశమైతే, దాన్ని జాతీయస్థాయిలో ఎందుకు రూపొందించరు? దేశవ్యాప్తంగా ఎందుకు అమలు చేయరు? అని నిలదీశారు.

రాజగోపాల్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలి : తమ్మినేని వీరభద్రం

నల్లగొండ, అక్టోబర్ 30: తన స్వార్థం కోసం ఉప ఎన్నికను తీసుకొచ్చిన బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. చండూరు మండలం బంగారిగడ్డలో నిర్వహించిన టీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో తమ్మినేని వీరభద్రం పాల్గొని ప్రసంగించారు. ఏడాది తర్వాత జరగాల్సిన ఎన్నికలు ఇప్పుడు ఎందుకు వచ్చాయి? అని ఆయన ప్రశ్నించారు.

ఈ నాలుగేండ్ల కాలంలో ప్రభుత్వం అభివృద్ధికి సహకరించలేదు కాబట్టి.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని చెబుతున్నాడు. నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే ఈ నిర్ణయం తీసుకున్నానని చెబుతున్నాడు.

ఇది వాస్తవం కాదు. వాస్తవం ఏంటంటే.. బీజేపీ అధిష్టానం ఢిల్లీ నుంచి సాగించిన కుట్ర ఫలితంగా ఈ ఎన్నిక వచ్చింది. రాజగోపాల్ రెడ్డికి రూ. 22 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. కానీ రూ. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చారని రాజగోపాల్ రెడ్డినే ఒప్పుకున్నారు. అంటే ఆయనకు బీజేపీ కాంట్రాక్ట్ ఇచ్చినందుకే రాజీనామా చేశానని చెప్పకనే చెప్పారు రాజగోపాల్ రెడ్డి.

పార్టీలు మారితే నష్టం లేదు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయకముందే.. బీజేపీ వద్ద గత మూడేండ్ల నుంచి అక్రమ సంబంధం పెట్టుకున్నాడట. ఇలాంటి అవినీతిపరులను, స్వార్థపరులను చిత్తుచిత్తుగా ఓడించాలి. బీజేపీ ఒక దుర్మార్గమైన పార్టీ. రాష్ట్రాల హక్కులను కాలరాస్తుంది. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సర్వనాశనం చేస్తోంది బీజేపీ పార్టీ. అనేక మతాలు, కులాల వారు కలిసిమెలిసి జీవిస్తున్నారు. హిందువులు మాత్రమే ఈ దేశంలో ఉండాలని తప్పుడు సిద్ధాంతాన్ని బీజేపీ ముందుకు తీసుకొస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ పార్టీ నిలువునా పాతరేస్తుంది అని తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు.

పరిశుభ్రతపై ఉత్సాహభరితంగా 2వ దశ ప్రచార కార్యక్రమం!

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:అపరిష్కృతంగా ఉన్న పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం లక్ష్యంగా పరిశుభ్రతపై రెండవదశ ప్రత్యేక ప్రచార కార్యక్రమం,.. 2022 అక్టోబర్ 2న ప్రారంభమైంది. స్వచ్ఛత/పరిశుభ్రతను, పారిశుద్ధ్యాన్నిసంస్థాగతం చేయడం, కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, అనుబంధ కార్యాలయాలు, సబార్డినేట్ కార్యాలయాల్లో అపరిష్కృ సమస్యలను తగ్గించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నెల రోజుల వ్యవధితో చేపట్టిన ఈ కార్యక్రమం 2022 అక్టోబర్ 31వ తేదీతో పూర్తవుతుంది. స్వచ్ఛతా కార్యక్రమంకోసం, ఇతర కార్యకలాపాల కోసం అంతర్గత పర్యవేక్షణా యంత్రాంగాలను మరింత బలోపేతం చేయడం, రికార్డుల నిర్వహణలో అధికారులకు శిక్షణ ఇవ్వడం, భౌతిక రికార్డులను డిజిటలీకరించడం, ప్రోటోకాల్‌లను నిర్దేశించడం వంటివాటిని కూడా ఈ ప్రచార కార్యక్రమం లక్ష్యాలుగా పెట్టుకున్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు నిజమైన స్ఫూర్తితో ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ లక్ష్యాలను సంపూర్ణంగా సాధించేందుకు పూర్తి ఉత్సాహంతో, వివిధ రకాల కార్యకలాపాలను కూడా అవి నిర్వహిస్తున్నాయి. కార్యాలయ ఆవరణలో అంతర్గతంగాను, ఆరుబయట, పరిశుభ్రతా కార్యకలాపాలను నిర్వహించడానికి జలవనరులు, నదీ అభివృద్ధి-గంగా పునరుజ్జీవన శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖ సమగ్ర విధానాన్ని అవలంబించింది. ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మంత్రిత్వ శాఖల పరిధిలోని వివిధ విభాగాలు/కార్యాలయాలు ఎంతో శ్రద్ధతో కృషి చేస్తున్నాయి. ఈ విషయంలో కేంద్ర జలసంఘం-కేంద్ర భూగర్భ జలమండలి గణనీయమైన కృషిని సాగిస్తున్నాయి.

దేశవ్యాప్తంగా వివిధ నీటి వనరుల పరిసరాలను శుభ్రపరచే కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు

లక్నోలోని గోమతి నది ఒడ్డున కుడియా ఘాట్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమం కేంద్ర భూగర్భజల మండలి (సి.జి.డబ్ల్యు.బి.) ఆధ్వర్యంలో పలు కార్యకలాపాల నిర్వహణ.

భువనేశ్వర్‌లో పురావస్తు పరిశోధనా శాఖ ఆధ్వర్యంలోని ఖండగిరి ప్రాంతంలో సి.జి.డబ్ల్యు.బి. ద్వారా ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమం

ఎగువ గంగా బేసిన్ ఆర్గనైజేషన్ కింద అయోధ్య స్థలం ఆవరణను పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దుతామంటూ కేంద్ర జలసంఘం (సి.డబ్ల్యు.సి.) ఉద్యోగులు, అధికారుల ప్రమాణం.

ఖడక్‌వాస్లా డ్యామ్ ఒడ్డున పరిశుభ్రతా ప్రత్యేక కార్యక్రమం నేషనల్ వాటర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహణ.

దేశంలోని కోల్‌కతా, అహ్మదాబాద్, జమ్ము, భోపాల్, చండీగఢ్, రాయ్‌పూర్, జైపూర్, డెహ్రాడూన్ తదితర నగరాల్లోని పాఠశాలలు, పార్కులు, కార్యాలయాల ఆవరణలు, సరస్సులు, చెరువుకట్టలు, నదుల తీరాలు తదితర ప్రాంతాల్లో సి.జి.డబ్ల్యు.బి. ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. వివిధ నగరాల్లోని చెరువులు, సరస్సులు, నదుల వంటి నీటి వనరుల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని ఈ శాఖ నిర్వహించింది. మహారాష్ట్రలోని నాగపూర్ నగరంలోని పోలీస్ తలాబ్, టి. జంక్షన్ ప్రాంతాల్లో రెండవదశ ప్రత్యేక ప్రచారం కింద నాగపూర్‌లోని సి.జి.డబ్ల్యు.జి., నాగపూర్ ఆరవ డివిజన్ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఉత్తరప్రదేశ్ రాజధాని, లక్నోలోని గోమతి నది ఒడ్డున కుడియా ఘాట్ వద్ద లక్నో బాహ్య పరిశుభ్రతా కార్యక్రమాన్ని సి.జి.డబ్ల్యు.బి. కార్యాలయం నిర్వహించింది. తద్వారా పరిసర ప్రాంతాల్లో అద్భుతమైన మార్పు తీసుకొచ్చారు. దీనికి తోడుగా, భువనేశ్వర్‌లోని ఖండగిరి పురావస్తు ప్రదేశంలో భువనేశ్వర్‌కు చెందిన సి.జి.డబ్ల్యు.బి. ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడబ్ల్యుసి ఎగువ గంగా బేసిన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోని అయోధ్య ప్రాంతంలోని ఉద్యోగులు, అధికారులు తమ ఆవరణలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రమాణం చేశారు. రెండవ దశ ప్రత్యేక స్వచ్ఛత అభియాన్ కింద అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఈ కార్యక్రమాల నిర్వహణకు వారు ప్రతిజ్ఞ చేశారు.

ప్రత్యేక పారిశుద్ధ్య ప్రచారంలో భాగంగా నేషనల్ వాటర్ అకాడమీ అధికారులు, సిబ్బంది ఖడక్‌వాస్లా డ్యామ్ ఒడ్డున స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమ లక్ష్యానికి మరింత ఊపునిస్తూ, స్వచ్ఛ గంగా జాతీయ పథకం (ఎన్.ఎం.సి.జి.) కార్యాలయం లోపలి భాగంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అనవసరమైన ఫైళ్లను గుర్తించి వాటిని పూర్తిగా తొలగించివేశారు. అదేవిధంగా, జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్.డబ్ల్యు.డి.ఎ.), కేంద్ర భూసార, మెటీరియల్స్ పరిశోధనా కేంద్రం (సి.ఎస్.ఎం.ఆర్.ఎస్.), కేంద్ర జలవనరుల, విద్యుత్ పరిశోధనా కేంద్రం (సి.డబ్ల్యు.పి.ఆర్.ఎస్.) వంటి కార్యాలయాలు కూడా తమ, తమ సంబంధిత విభాగాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాయి. ఫెండింగ్ ఫైళ్లను తగ్గించుకోవడానికి, తమ కార్యాలయ ఆవరణలో, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను పెంపొందించడానికి గణనీయంగా కృషి జరిగింది.

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి- సీజేఐని కోరిన మమతా బెనర్జీ

కోల్‌కతా, అక్టోబర్ 30: కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ యూయూ లలిత్‌ను కోరారు. కోల్‌కతాలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జురిడికల్ సైన్సెస్ (ఎన్‌యూజేఎస్) స్నాతకోత్సవ వేడుకకు సీజేఐ లలిత్ వీసీగా హాజరయ్యారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీఎం మమతా బెనర్జీ ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలను వేధింపుల నుంచి రక్షించాలని న్యాయవ్యవస్థను కోరారు.

సమాజంలోని ఒక నిర్దిష్ట వర్గం ప్రజాస్వామిక అధికారాన్ని స్వాధీనం చేసుకుంటుందంటూ పరోక్షంగా బీజేపీపై మమతా బెనర్జీ మండిపడ్డారు. 'ప్రజాస్వామ్యం ఎక్కడ ఉంది? దయచేసి ప్రజాస్వామ్యాన్ని రక్షించండి' అని సీజేఐని ఉద్దేశించి అన్నారు. ప్రజాస్వామ్య సంస్థలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే ధోరణి కొనసాగితే దేశమంతా రాష్ట్రపతి పాలనకు దారి తీస్తుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం, సమాఖ్య నిర్మాణాన్ని పరిరక్షించాలని సీజేఐ జస్టిస్ లలిత్‌ను ఆమె కోరారు.

కాగా, మీడియా కూడా పక్షపాతంతో వ్యవహరిస్తున్నదని సీఎం మమతా బెనర్జీ విమర్శించారు. వారు ఎవరినైనా నిందిస్తారా అని ప్రశ్నించారు. మన ప్రతిష్టకు భంగం కలిగితే ఇక అంతేగా అని అన్నారు. తీర్పు వెలువడకముందే చాలా విషయాలు జరుగుతున్నాయని విమర్శించారు. తాను తప్పు మాట్లాడితే క్షమాపణలు కోరుతున్నానని ఆమె అన్నారు.

అలాగే న్యాయవ్యవస్థ పరిస్థితి మరింత దిగజారిందని మమతా బెనర్జీ విమర్శించారు. 'ప్రజలు న్యాయవ్యవస్థపై విశ్వాసం కోల్పోయారని నేను చెప్పడం లేదు, కానీ ఈ రోజుల్లో పరిస్థితి మరింత దిగజారింది. అన్యాయం నుంచి ప్రజలను న్యాయవ్యవస్థ రక్షించాలి. వారి మొరను వినాలి. ప్రస్తుతం ప్రజలు తలుపుల వెనుక ఏడుస్తున్నారు' అని ఆమె వ్యాఖ్యానించారు.

నవంబర్‌లో వసంత మండపంలో కార్తీక మాస విష్ణుపూజలు

తిరుపతి, అక్టోబర్ 30: లోకక్షేమాన్ని కాంక్షిస్తూ పవిత్ర కార్తీక మాసంలో తిరుమలలో విష్ణు పూజలు జరుపనున్నారు. వచ్చే నెల 4 వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు కేవలం నాలుగు రోజుల పాటు ఈ పూజలు జరుగుతాయి. తిరుమల వసంత మండపంలో శ్రీమహావిష్ణువుకు సంబంధించిన పూజలు వైఖానసాగమబద్ధంగా నిర్వహించాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌లో ఈ పూజా కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.నవంబరు 4న శుక్రవారం మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు విష్ణుసాలగ్రామ పూజతో ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అదేవిధంగా, నవంబరు 5న మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు కైశికద్వాదశి ? శ్రీ తులసీ దామోదర పూజ, నవంబరు 10న ఉదయం 8.30 నుంచి 10 గంటల వరకు గోపూజ, నవంబరు 21న ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ధన్వంతరి జయంతి నిర్వహించనున్నట్లు టీటీడీ పేర్కొన్నది.

భారతదేశంలో ఇప్పటికే అభివృద్ధి చెందిన నమూనాలపై అవగాహన సాధించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా వాటిని అమలు చేసి సులభతర జీవనం మరింత

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎఫ్‌డిఐఐ, ఎన్ఐడి, నిఫ్ట్, ఐఐఎఫ్‌టి, ఐఐపి విద్యా సంస్థల విద్యార్థుల సమావేశం ఈరోజు నగరంలో జరిగింది. 'డిజిటలైజేషన్, ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్: భారత ఆర్థిక వ్యవస్థకుమూలస్తంభాలు' అనే అంశంపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్, కేంద్ర పరిశ్రమ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

తన ప్రసంగంలో శ్రీమతి నిర్మలా సీతారామన్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించారు. ప్రధానమంత్రి తన ప్రసంగంలో సూచించిన పంచ సూత్రాలు (పంచ పరిష్కారాలు) తీవట 1 అమలు చేయడం ద్వారా భారతదేశం మరింత బలోపేతం అవుతుందని శ్రీమతి నిర్మలా సీతారామన్ అన్నారు. మన సంస్కృతి వారసత్వ సంపదను చూసి మనం గర్వించాలని అన్నారు. "ఇప్పటికే భారతదేశం అభివృద్ధి చేసిన స్థిరమైన డిజైన్ ల గురించి తెలుసుకోండి వాటిని ప్రస్తుత తరం ప్రజల జీవన సౌలభ్యం కోసం వాటిని మరింత మెరుగుపరచండి" అని విద్యార్థులకు శ్రీమతి సీతారామన్ సలహా ఇచ్చారు. తోలు, ఆభరణాల రంగంలో స్వదేశంలో అభివృద్ధి చేసిన వివిధ డిజైన్లను ఆమె విద్యార్థులకు ఉదాహరణగా వివరించారు. 'విద్యార్థులు మార్పును స్వీకరించి మార్పును కొనసాగించే సాధనాలుగా ఉండాలి.' అని శ్రీమతి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచానికి ఒక ఆశా కిరణం గా ఉందని కేంద్ర పరిశ్రమ, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, జౌళి శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అన్నారు. కోవిడ్ సమయంలో దేశంలో విజయవంతం అయిన పీపీఈ కిట్లు,పరీక్ష కోసం ఉపయోగించే స్వాబ్ లాంటి వివిధ ఆవిష్కరణలను ఆయన వివరించారు.

కోవిడ్ నివారణ కోసం హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భారత్ బయోటెక్ వ్యాక్సిన్ అభివృద్ధి చేసి ఉత్పత్తి చేసిన అంశాన్ని శ్రీ గోయల్ విద్యార్థులకు గుర్తు చేశారు. ఉత్తమ డిజైన్లకు రూపకల్పన చేసి, ఖర్చు తగ్గించే అంశాలపై దృష్టి సారించాలని ఆయన విద్యార్థులకు సలహా ఇచ్చారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన శ్రీ గోయల్ పేటెంట్లు పొందడానికి ఆన్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల అంకుర సంస్థలు, పేటెంట్లు పొందేందుకు కృషి చేస్తున్న వారికి ప్రయోజనం కలుగుతుందని మంత్రి అన్నారు.

ఈరోజు హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన కార్యక్రమంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, ఫుట్‌వేర్ డిజైన్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ మరియు అధిపతులు, వాణిజ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి రాజీవ్ సింగ్ ఠాకూర్, ఎఫ్ డిడి ఐ ఎండీ శ్రీ అరుణ్ కుమార్ సిన్హా,నిఫ్ట్ డైరెక్టర్ శ్రీ విజయ్ కుమార్ మంత్రి, ఎన్ఐడి కి చెందిన ప్రొఫెసర్ శేఖర్ ముఖర్జీ, ఎఫ్ డిఐఐ హైదరాబాద్ సెంటర్ ఇంచార్జ్ శ్రీ దీపక్ చౌదరి, ఐఐఎఫ్‌టి డీన్ డాక్టర్ శ్రీమతి సతీందర్ భాటియా, ఐఐపీ చైర్మన్ వాగీ దీక్షిత్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీకురుమూర్తి స్వామి ఆభరణాల ఊరేగింపు

మహబూబ్‌నగర్, అక్టోబర్ 30: శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆభరణాల ఊరేగింపు వైభవంగా జరిగింది, ఆదివారం ఆత్మకూరు ఎస్బీఐ నుంచి దేవస్థానం వరకు జరిగిన ఊరేగింపులో ఆలయ చైర్మన్, ఆభరణాలు తలపై పెట్టుకుని బయలుదేరుగా వెంట వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్, జడ్పీటీసీ రాజేశ్వరి రాములతోపాటు వివిధ పార్టీల నేతలు అధికారులు పాల్గొన్నారు.

అనంతరం స్వామివారికి ఆభరణాలు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం జరిగే ఉద్దాల ఉత్సవానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే వందలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి బారులు తీరారు.

మునుగోడులో టీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరు: ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 30: మోడీ, బోడి, ఈడీలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ గెలుపును ఆపలేరని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి అన్నారు. ఎన్ని కోట్లు డబ్బులు వంచినా తెలంగాణ ప్రజల గుండెల్లో సీఎం కేసీఆర్ స్థానం స్థిరంగా ఉంటుందని చెప్పారు. మునుగోడు మండలంలోని సింగారంలో కౌశిక్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. దీనిని జీర్ణించుకోలేని బీజేపీ సర్కారు తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.

జర్నలిస్టులకు దీపావళికి బహుమతులు ఇవ్వలేదు-సీఎం బసవరాజ్ బొమ్మై

న్యూఢిల్లీ, అక్టోబర్ 30:జర్నలిస్టులకు దీపావళి స్వీట్ బాక్స్‌లతో పాటు నగదు బహుమతులను కర్ణాటక ముఖ్యమంత్రి కార్యాలయం అందజేసింది అనే ఆరోపణలపై న్యాయవిచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కొందరు జర్నలిస్టులకు లక్షల నగదును ముడుపుగా ముట్టజెప్పిందని.. ఇది ముఖ్యమంత్రి ఇచ్చిన ముడుపు కాదా..అంటూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణదీప్ సింగ్ సుర్జేవాలా ప్రశ్నించారు. అయితే ఈ ఆరోపణలపై కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మై స్పందించారు. ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆయన స్పష్టం చేశారు. ఇదంతా కాంగ్రెస్ సృష్టించిన బూటకమన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎవరికి ఎలాంటి కానుకలు ఇచ్చారో తనకు తెలుసు అని అన్నారు. కాగా తమకు సీఎం సన్నిహితుల నుంచి అందిన గిఫ్ట్ లను తిరిగి ఇచ్చేశామని పలువురు జర్నలిస్టులు చెప్పిన విషయం తెలిసిందే. కొందరు ఈ విషయంపై లోకాయుక్తలో ఫిర్యాదు చేశారని.. దర్యాప్తులో నిజాలు తెలుస్తాయని వెల్లడించారు.



IN THE COURT OF HON'BLE X ADDI CHIEF JUDGE CITY CIVIL COURT AT:HYDARABAD.
O.P.NO.1984 OF 2019

BETWEEN:
Shashikala Bhai
....Petitioner

AND

K.G.Aniketh Koyalkar and Others.
...Respondent

To,
1.G.Balraj,
S o.G.Narsimha,
Occ:Owner of Crime Vehicle,R/o.H.No.4-371, Behind Govt High School,Ghatkesar Mandal, Malkajgiri Dist:Hyderabad.
...R2

2.Shiva Reddy Peta Umesh Kumar,
S/o.Shivareddy Peta Gopal, Occ:Driver Of The Crime Vehicle,
R/o.H.No.18-9-9/A/10, Chandrayangutta, Keshavagiry, Chandrayangutta, Hyderabad.
....R4

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compen sation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on **2-11-2022** at 10.30 am for your appeara nce either in person or through an advocate, failing which the case will be heard and decided on me rits in your absence.

(BY ORDER OF COURT)
Sri.Ravi Krishna Kumar,
Advocate
16-2-147/48/A,
Near Charmas,
MALAKPET,
Hyderabad.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.